ఈనాటకమునందువచ్చు పాత్రములు.

పురుషులు.

దశరథుఁడు—కోసలదేశాధిపతి.

రాముఁడు—
లక్ష్మణుఁడు— } దశరథపుత్త్రులు.

విశ్వామిత్రుఁడు—
వశిష్ఠుఁడు— } మునులు

నారాయణుఁడు—విశ్వామిత్రశిష్యుఁడు.

శతానందుఁడు—జనకుని పురోహితుఁడు.

శంకరుఁడు—వశిష్ఠశిష్యుఁడు.

జనకుఁడు—మిథిలానగరాధినాథుఁడు.

శతానందుఁడు—జనకునిపురోహితుఁడు.

స్త్రీలు.

కౌసల్య—
సుమిత్ర—
కైక— } దదరథునిభార్యలు.

కావేరి—కౌసల్యదాసి.

రుచిర—కైకదాసి

తాటక—రాక్షసాంగన.

సీత—రామునిసతి.

మృదుల—సీతచెలిమికత్తె.



శ్రీ

కల్యాణరాఘవము.

ప్రస్తావన.

నాంది.

మ. నవనీతోపమకాయుఁడై బుధనుతుఁడై ♦ న, న్నూర్భరి శౌర్యంబుతో
సవనంబున్నెఱవేర్చి, గాధిసుతుని ♦ న్సంతుష్టుఁగావించి, శం
భువుచాపంబవలీలఁద్రుంచి, సిరియా ♦ భూపుత్త్రిఁగైకొన్నట్ట, రా
ఘవరాముండు, దయాబ్ధి మీకొసఁగుత ♦ న్గల్యాణముల్నిత్యమున్.

(నాంద్యంతమున సూత్రధారుఁడు తెఱవంకఁ జూచి)

సూత్ర—నటీ! ఇటొకసారి రమ్ము.

(ప్రవేశించిన నటిఁ జూచి)

ప్రేయసీ! పానుగంటి లక్ష్మీనరసింహరావుగారు పండ్రెండవ నాటక మొకటి క్రొత్తగా వ్రాసినారు. తత్ప్రదర్శన కార్యమందు నీవు నాకు సహాయురాలవగుదువను నాశతో నిన్నిప్పుడు పిలిచితిని.

నటి—అసహాయశూరులకు సాహాయ్యము నిమిత్తమాత్రమైనను నాయందలి దయచే, గౌరవము చేసన్నుఁ దోడ్పడు మంటిరి. కాని యీనాటక మేదో సెలవిచ్చెదరా?

సూత్ర—

గీ. ప్రథితరామాయణ గ్రంథ ♦ బాలకాండ
మందలికథను దెల్పు క ♦ ల్యాణరాఘ
వంబునానొప్పు నొకనాట ♦ కంబు కంబు
కంఠి ! యిది, సర్వశుభదాయ ♦ కంబుమనకు.

నటి—(నవ్వుచు) ఇచటనా ? అచటనా ?

సూత్రి—అట్లనెదవేమి ?

నటి—ఇచటనేయయినయెడల, నెన్ని నాటక ప్రదర్శనములు గావించినను గనుబొమలమీంది వానివలెనొక్కరీతిగ నుంటిమికదా?

సూ—ధనవంతులము గాలేదనియా నన్నుం బరిహాసించుచున్నావు?

అ॥ ధనమెసుఖదమంచుం ♦ దలంతు వే, ధనులలో
నతిదరిద్రులంట ♦ నధికదుఃఖు
లైనవారుగలరు; ♦ కానసుఖంబునొ
సంగంద్రుప్తికిలను ♦ సాటిలేదు.

న—ప్రశ్నోత్తరసందర్భము బాగుగనున్నది ! అటులేని మీ "సర్వశుభదాయకము" తృప్తిగావలయునుంగాని నాటకమెట్లగును?

సూ—నీ ప్రశ్నమునుగుంటచిక్కులు పెట్టుకొంటివనుమా !

గీ. చేయచేసర్వసుఖములు ♦ మానవునకుం
జేయునొయట్టి తృప్తిం దె ♦ చ్చియిడు నీవ
విత్రనాటకమందుచే ♦ వివిధసౌఖ్య
దాయకంబిదియనవచ్చుం ♦ దోయజాక్షి॥

న—సరే ! తెలిసినది, లేనివియున్నట్లే తలంచుకొనిసంతసిం

చుటుకదా తృప్తి ! అట్టిభావనాజన్య మహానందప్రవాహంబున నోలలాడ్చు నాటకముగాన "సర్వశుభప్రద" మంటిరి కాఁబోలు.

సూ—ఓ ! గడుసుదానా ! నన్నెక్కడనుండి యెక్కడకీడ్చుకొనిపోవు చుంటివి ! పావనగ్రంథసంభాషణము భావజానందములో విరమింపఁజేసితివే ! నీవేనన్ను జయించితివి. పోనిమ్ము. ఈప్రపంచమందాఁడు వారి కోడనివా రెవరు?

గీ. కూ్రరనారాచవితతికి, ♦ ఘోరకదన
రవములకు,జంకనట్టిపీ ♦ రపురుషుఁడును,
గలికికొ్రవ్వాఁడిచూపుఁదూ ♦ పులకు,ఁజిలుక
పలుకులకుఁబోలిదాసుఁడై ♦ పడునుగాదె !

నటి—మీరుమాత్రమాఁడువారుకారా ? కల్లమీసములతోఁ గట్టుకత్తులతో నాఁడువారాఁడువారికోడిరి. దానికేమిగాని, యీశృంగారప్రసంగమింతటితోఁ గట్టిపెట్టి, కథానాయకుఁడును బతితపావనుండు నగు శ్రీరామచంద్రమూర్తింగూర్చి యొకింతచెప్పఁ ; డదివిని నాటకప్రదర్శనమునకుఁ బోయెదను.

సూత్ర—ప్రియురాలా ! మంచిత్రోవకు వచ్చితివి. శ్రీరామమహిమ యడుగుటకుం జెప్పుటకుఁగూడఁ దగినది. కానిపూర్ణముగఁ దృప్తికరముగ వర్ణింప నా కశక్యము.

గీ. అవనిరక్షింపదయతోడ ♦ నవతరించి
నట్టియాసచ్చిదానంద ♦ మైనతండ్రి,
రామచంద్రుఁడుమనయంత ♦ రంగములకు
లొంగని యామేయుఁగొల్లు ప ♦ ల్కులకులొంగు !

గీ. కానిపూర్వపుణ్య ♦ కర్మ ఫలంబున
నను భవింపఁ గలిగి ♦ రామహాత్మ
పై నిగల్గు భక్తి ♦ వలన జనించిన
యమృతమంజనా సు ♦ తాదు; లింతి!

మఱియు, నాబహిఃప్రాణమా! ఒక రహస్యముఁ జెప్పెద వినుము.

సీ. జనకాది బంధు నా ♦ శనవిపన్నులై
దిక్కు లేకేడ్చెడు ♦ దీనులకును
బట్టినదెల్లను ♦ భస్మమైపోయెడు
భగ్నసంకల్ప ని ♦ ర్భాగ్యులకును,
వచియింపరాని దు ♦ ష్పాతకంబులుసల్పి
కుళ్ళికుళ్ళి తపించు ♦ కుజనులకును
జదివినకోలఁదిని ♦ సందేహ చిత్తులై
యూఁగులాడు విపశ్చి ♦ దుత్తములకు.

ఆవె. నట్టియిట్టివారి ♦ కననేల? నానా, భ
వార్తులైనవారి, ♦ కమృతసౌఖ్య
కాములెల్లరకును ♦ గనకాంగి! గట్టిగా
నమ్మ! దిక్కు రామ ♦ నామమొకటె ||

న—ఔను, నాథా! ఈయన రామాయణ నాటకములాడు చోనాకుఁ గాయకష్టములుగూడ నగపడుటలేదు.

సూత్రి—ప్రియురాలా! అదియొక వింతగాదు.

గీ. మనసునకు దేహంబునకు న ♦ బంధమున్న
యంతదాఁక నెతను బాధ ♦ లంటు నరుల;
భక్తిభరితాత్మ. తనువును ♦ బాసియెపుడు
వేఱగునో, తనుబాధలు ♦ న్వీడునపుడె.

నటి—ఆహా! ప్రాణేశా? ఈరామాయణనాటకము లుభయ తారకములుగదా!

సూత్ర—నిన్నును నన్నే కాదు. లేఖకపాఠకద్రష్ట పరిదర్శ కాదులనందఱుఁ దరింపఁజేయ సమర్థములు.

నటి—నిజముగా నేనెంతో ధన్యురాలను.

గీ. దశరథక్ష్మాతలేంద్రుండు ♦ తనసతులకుఁ
దెచ్చిపాయస మర్మిలి ♦ నిచ్చినట్లు
నాకుఁ గరుణించి యిడితిరి ♦ నాథ! యిప్పుడు
పరమపావనమా రామ ♦ భక్తిసుధను.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

శ్రీ

కల్యాణ రాఘవము.

ప్రథమాంకము.

(ప్రవేశము— దశరథుఁడు, కౌసల్య, సుమిత్ర, కైకేయి.)

దశ—సతులారా! ఋశ్యశృంగునిచే యజ్ఞమునఁ జేసిన జన్నము దైవ కటాక్షమునఁ బూర్తియయినది. ఇదిగో పాయసము. యజ్ఞదేవ దత్త ప్రసాదము. దీనిని మీరు భుజియించి గర్భముల ధరింపుఁడు.

కౌ—మేమందఱము మడుఁగుబట్టలధరించి శుచిగ నున్నారము. తామే మాకొసఁగుఁడు. భుజింతుము.

దశ—కౌసల్యా! ఈపాయసమున నీకెంత కావలయును?

కైకే—ఏమైన మధురపదార్థమితరులకుఁ బంచియిచ్చుచో ముందుగాఁ జిన్నవారికిచ్చుటఁ దీఱుట మంచిపని కావున నాథా! మీరు మాయక్కగారి నడిగినప్రశ్నము నన్నెమొదనడిగిన యెడల సంతసంబె బాగుగ నుండునేమో?

దశ—కైకా! కేవల రుచిప్రధానమై కడుపు నిండించుకొనుటకుమాత్రమే పనికివచ్చు నైహిక పదార్థమునుబంచిపెట్టునపుడు నీవనినట్లు చేయవచ్చునేమోకాని దైవప్రసాదితమగునీపవిత్రవస్తువును గూర్చి నీవు చెప్పినయేర్పాటు పనికిరాదేమో!

కై—దైవప్రసాదమునకందఱు సమానార్హులే కదా! అట్టిచోఁ బెద్దచిన్న భేదమేల చేయవలయును? కావున ముగ్గురకు సమానముగాఁ బంచిపెట్టుము.

సు—చెల్లెలా! వారి యిష్టానుసారము వారే యాచరింతురు. నీబోధన మేల?

కై—నేను నీకేమియు బోధింపలేదు. నీవు నన్ను మందలింప వలసినపని లేదు.

కౌ—(అపవారించి సుమిత్రతో) చెల్లెలా! నీవూరకుండుము. మనకు భర్తతోఁగాని చెల్లెలితోఁగాని వాదమెందులకు? ఏదైవ కటాక్షమునఁ బాయసపాత్రము నాథునకు లభించినదో యాదైవకటాక్షముచేతనే యది మనముగ్గురకు దైవము విధించిన యేర్పాటు ననుసరించియే సిద్ధించును.

సు—(అపవారించి, కౌసల్యతో) అందరకంటె భర్తకధికానురాగాస్పదమ నని కాఁబోలు నీతివాక్యబోధన మారంభించినది.

కౌ—(అపవారించి సుమిత్రతో) భర్తయందుఁగల చనవున నామె యేమియనఁ బల్కినచో మన మన్యథా యెంచఁదగదు.

కై—నాథా! ఊరకుంటిరేల? ముగ్గురకు మూఁడుసమభాగములు చేసి యిచ్చుటయే న్యాయముకాదని తోఁచినదా యేమి?

దశ—కైకా! అట్లు తోఁచినఁ దప్పుగాదని తోఁచుచున్నది.

కైక—అట్లయిన నాకందరకంటె దక్కువ నిచ్చెదవా?

సు—చెల్లెలా! ఈపాయసముతో నాఁకలిదీర్చుకొనఁదలఁచితివా? ఇది దైవదత్తమగు పదార్థము. కొంచెము భుజించిన నేమి? విశేషముగ భుజించిన నేమి? గిండెడు సాలగ్రామతీర్థముఁ ద్రాఁగిన ఫలమొకయుద్ధరిణెఁడుతీర్థము ద్రాఁగిన ఫలముకంటె నెక్కుడగునా?

కౌ—(అపవారించి) చెల్లెలా! అడుగనిదే నీవేలమాటలాడెదవు?

కై—అక్కా! మీరిద్దఱు జ్యేష్ఠదేవులు. మీరు పెద్దవంతులు వచ్చినగదాయను ధైర్యముతో నెన్నిశీఘ్రరంగనీతులయినఁ జెప్పఁగలరు. నేను గనీయసురాలను. కనిష్ఠురాలను. అధమురాలను. నీచురాలను. పాపాత్మురాలను. మీరిద్దరారగింపఁగా నేదయిన నొక్కయుచ్ఛిష్టబిందువుమిగిలిన నది మీయిద్దఱప్రసాదమని యెంచి కన్నుల కద్దుకొని తినవలసినదానను.

దశ—కైకేయీ! ఎందులకీకోపము? చూడుము. (చేయి పట్టుకొని) నేనుఁ జెప్పినమాట వినుము.

కైక—ఒక్కనీవు చెప్పినమాటల వినుతోడనే నాబ్రదుకు తెల్లవారునా? ఈయక్కగారు చెప్పినమాట వినవలయును. ఆయక్కగారు చెప్పినమాట వినవలయును. కనిష్ఠురాలనై నీయింటఁ బ్రవేశించిన దోషమునకు నాకేచిన్నతనముతప్పును? అనురాగములలోఁ జిన్నతనము. ఆదరణములలోఁ జిన్నతనము. ముచ్చటలలోఁ జిన్నతనము. ముడుపులలోఁ జిన్నతనము. మాటలలోఁ జిన్నతనము. మర్యాదలలోఁ జిన్నతనము. బ్రదుకంతలోఁగూడఁ జిన్నతనము. పరములోఁ గూడఁ జిన్నతనము.

సుమి—(తనలో) కానిచూచుచూపులలోఁ బెద్దతనము. సూడుమాటలలోఁ బెద్దతనము. బుడిబుడియేడుపులలోఁ బెద్దతనము. బూకరింపులలోఁ బెద్దతనము. గయ్యాళితనములలోఁ బెద్దతనము. గడుసుదనములలోఁ బెద్దతనము. కాఱుమాటలలోఁ బెద్దతనము. కాటులాటలలోఁ బెద్దతనము.

దశ—(అపవారించి) కౌసల్యా! నీకెంతవంతు కావలయునని యడిగితివి. చెప్పవైతివేమి?

కౌ — (అపవారించి) [illegible] కైకేయి కోరినంత [illegible] నాకొకటిచ్చి మిగులు దానిలో మీకు కోరినగా నాకుఁ [illegible].

కై — అక్కా! నాకు వంతు నీయవలదని భర్తతో రహస్యముగఁ జెప్పుచున్నావా?

కౌ — చెల్లెలా! నీకే పెద్దభాగము నీయవలెనని చెప్పుచున్నాను.

కై — నాకంత యాస లేదమ్మా! నాకట్టి పేరాస లేదమ్మా! నాకట్టిదురాశ లేదమ్మా! పెద్దవారైన మీకే పెద్ద పెద్దయాశలుండును గాని—

సు — చెల్లెలా! ఎందుకు [illegible]? భాగములు [illegible] భర్తగారితో మేమేమైనఁ బ్రార్థించితిమా? పెద్దవారలని చిన్నవారలని సమభాగములని లేనిపోని రాద్ధాంత పూర్వపక్షములన్ని నీవే చేయుచున్నావుకదా! మేమేమైన మాటలాడితిమా?

కై — అక్కో! మీరు [illegible]. నాలి [illegible]. [illegible] చీమలు. సన్నసన్న [illegible]. నన్ను భగవంతుఁడు పెద్దగొంతు, పెద్దకడుపు, పెద్దయాశతో సృష్టించినాఁడు. పాత్రము లోని పరమాన్నమంతయు నేనే భక్షింపవలయునని [illegible] ననుకొంటరేమో! నాకేమియు నక్కఱలేదు. [illegible] భుజింపుఁడు. మీరిద్దరే పుత్త్రులఁ గనుఁడు నాథా! నేను బోవుచున్నాను.

(పోఁబోవును.)

దశ — (ఊసూరనుచు) అబ్బ! కైకేయీ! ఆగుము. ఎప్పుడును కోపమేనా?

సుమి — (తనలో) బెదరింపు లేగాని యెక్కడకుఁ బోవును?

కౌ — (కైకనుబట్టుకొని) చెల్లెలా! పోకుము. [illegible]

పదార్థమును నిరాకరింపుటదోషము. అమ్మా! నీయిష్టమువచ్చినంత భాగమును నీవు తీసికొనుము. మిగిలినదే మేము భక్షింతుము.

కై—సమ్మానకరము. అమ్మా! అంతయు మీరే తీసికొనుఁడు. నాకేమియు నక్కఱలేదు. మీకుఁగలుగు పుత్రులు నాపుత్రులు కాక పోవుదురా?

సుమి—చెల్లెలా! నీకుఁగలుగు పుత్రులు మాకు మాత్రము పుత్రులు కాక పోవుదురా? నీకెంతో మంచిమనసు? నీవు ముందు తెచ్చి భుజింపుము.

దశ—(చేయిపట్టుకొని) కైకా! పుత్రార్థినై నేను దేవునెంత ప్రార్థించితినో పాయసమందిని పుత్రులఁగనవలసినదని నిన్నింతకంటె నెక్కువగఁ బ్రార్థింపవలయునా?

సుమి—(తనలో) నాథా మీకేలా యనవసరపు. పిరికెవమేమనము మేము మూఁడం బ్రార్థింపవలసివచ్చినది.

కైక—నాథా! పొడిపొడిమాటలచే సంతోషపెట్టఁ బ్రయత్నింపకుము. నేనెంత బేలమనసు గలదాననయినను నీవియెగుప్తె ప్రార్థనములు. కౌసల్యాస్త్రీంధానములు, పైకిచకిచలు, కాని ధుమధుమలు, పై మమకారములు లోని వెటకారములు, పైగోడు, కాని సూడు, తెలియలేనంత మందబుద్ధినిగాను. పాయసమిచ్చుటలో నుంబడు పాతమాదయినది.

దశ—పక్షపాతముగగాక సరిగఁ బంచియిచ్చెదను.

కైక—సెబాస్. సరిగనిచ్చెదవుకాదా? ఇమ్ముత్రము. వలసినవారెవరు?

దశ—"సరిగ" యనఁగ నీయభిప్రాయమేమి?

కైక—ఇదిగో ఏ పెద్దల కధికభాగములనిచ్చి యధికులఁ జేసి నన్నన్నివిధములఁ జిన్నసేయఁ దలఁచితివో యట్టి సహాయకులనె యడుగుము.

దశ—ఏమి? సుమిత్రా! నీయభిప్రాయమేమి?

సుమి—నేను పెద్దనుగాను; చిన్ననుగాను. నడిమిదానను. నన్నడుగనేల?

దశ—సతులారా! మీలోమీరు నిష్కారణముగ వైరమొంద వలదు. నేను సరిగఁ బంచియిచ్చెదను.

కైక—"సరిగ" యనఁగ సమభాగములుగ ననియభిప్రాయమగునెడలఁ గానిండు.

దశ—సరిగ యనఁగ న్యాయముగ.

కైక—న్యాయమనఁగ నేమి? మీబుద్ధికి న్యాయమా? మా యక్కలబుద్ధికి న్యాయమా? నాబుద్ధికి న్యాయమా? దైవబుద్ధికి న్యాయమా? ఎవరుచెప్పిన న్యాయము? ఏటిన్యాయము? పాయసప్రదాతయగు యజ్ఞదేవుఁడీ పదార్థమును మాముగ్గుర కొసఁగుమనినాఁడా? లేదా?

దశ—అట్లే సెలవిచ్చినాఁడు.

కైక—అంతేకాని బుద్ధిచేత నాలోచించి న్యాయమని తోఁచిన క్రొత్తన్యాయము ననుసరించి కొందఱను సంతోషపెట్టి కొందఱ నేడ్పించి యిమ్మని యిన్నిమాటలు చెప్పినాఁడా? ఏమి? మాటలాడ రేమి?

దశ—అట్లు సెలవీయలేదు.

కైక—లేనియెడల నింత సందేహమేల? ఈయోజనము లేల? ఈతొట్రుపాటేల? నానోరు కొటవేయనేల?? మీరన్న న్యాయము

న్యాయముకాదు. పెద్దభార్యకొక్క-న్యాయ ... మాయక్క-చెప్పినట్లు ... డిమిభార్య కొక్క-న్యాయము. చిన్నభార్య కొక్క-న్యాయము ... ద్వప్రసాదమున కందఱుసమానార్హులను లోకన్యాయము ననుస ంచి పంచిపెట్టుము.

దశ — కైకా! బ్రాహ్మణుల కనేకపర్యాయములు నీవుదాన ...క్షిణాదుల నిప్పించితివికదా! పెద్దలకు చిన్నల కొకరీతినే యిప్పిం తివా?

కైక — బ్రాహ్మణులకిచ్చినదినాసొమ్ము. నాసొమ్మును నా యిష్టానుసారముగఁ బంచియిచ్చెదను. నాయనుగ్రహము ననుసరించి యిచ్చెదను. నీభండారములోని సర్వధనమును మాయక్క-లకిచ్చిన ...న నేను నోరెత్తుదునా? నీవు నన్ను నిరాకరించి మాయక్క-ల ...డనే కాలక్షేపము చేసినను యిన నేను దైవమును దూఱుచు నీపాద ...ులయొద్దఁబడి యుండుదాననే కాని యిదియేమియని పలుకవలసిన ...దాననా?

సుమి — (తనలో) అబ్బా! ఏమిశాంత చిత్తత! ఏమిసహనశక్తి! ...టులేనాథుఁడు చేసిన యెడలయీసాకేతపురినిసమూలముగానముద్ర ...నగలుపకమానుదువా? కైకమ్మతల్లీ! నాథుఁడు నీయెడల సత్యను ...గుఁడై మాయెడల నొకరీతిగనున్నను మాకు నాథునికిఁ గూడఁ ...వాట్లుతప్పలేదయ్యెను.

కైక — నీయనుగ్రహమును గనఁబడుచుటకు నీయిష్టమునుఁ ...పుటకు నీన్యాయమును ... సంభావనకు వచ్చిన ముష్టిబావ ...య్యలకువలె మేము నీబంగారము పెట్టలేదే? నీమనుగోరలేదే? ...వస్తువేదియును దేవరింపలేదే?

దశ — ఈపరమాన్నము నావస్తువుకాదా?

కైక—ఎట్లు?

దశ—(నవ్వుచు) యజ్ఞపురుషుఁడు నాకొసంగుటచే నాది.

కై—మిమ్ము తినుమని మీకిచ్చెనా?

దశ—(నవ్వుచు) నీవు నన్నిట్లు వేఁపుకొని తినుటకు నాకిచ్చినాఁడు. తెలిసినదా?

సుమి—(తనలో) మాతో పాటు.

కైక—నా నాఁ యెంత ధర్మశీలుఁడవు! నాదిమీఁది యనుభోగమును జేయుచుంటివి. నీయనుగ్రహశీలినులమే! నీసహధర్మచారిణులమే! పుత్ర భిక్షఁగోరి మీతో పాటు యజ్ఞము మేముగూడ జేయలేదా? మీవలెనే యజ్ఞదీక్ష మేముగూడ నెఱపలేదా? మీవలెనే మేముగూడ యజ్ఞదేవుఁ బ్రార్థింపలేదా? అట్టి యజ్ఞఫలమగు నీపాయసము నీకొక్కనికే యీయఁబడినదా? అందుచేసినదా? అటుకాదు. అది మాకొఱకు నీచేతికీయఁ బడుటచే నీదిగాఁడనయినది. కాని నీకీయఁబడుటచే నీదయి నీవు మాకిచ్చుటలేదు. మాకిచ్చినది యజ్ఞపురుషుఁడే, నీకున్న స్వత్వమే మధ్యమా కన్నిటా భేదమాయనకు —

దశ—సరే. ఆయనను లేదు. మీకట్టి భేదము మున్నదందువా? లేదందువా?

కైక—మీ ప్రశ్నము నాకు బాగుగఁ దెలియుట లేదు.

దశ—సుమిత్రా! నా యభిప్రాయము నీవు చెల్లెలికిఁ జెప్పుము.

సుమి—చెల్లెలా! నీవందఱకంటెఁ జిన్నదానవనియు నీకంటె నేనుఁ బెద్దదాననియు నీకును సర్వజ్యేష్ఠురాలనియు భేదము మనలో నున్నదా లేదా యని యడుగుచున్నారు.

కైక—అట్లు వ్యాఖ్యానము లేకేమి?

దశ—కావున నేనొక్కసంగతిని చెప్పెదను. విను ఒక పావుగడియ సేపు మీరు సవతులమనుమాట మఱచిపొండు. మీరొక్కతల్లి బిడ్డలని యెంచుకొనుఁడు. అన్యోన్య ప్రేమాధిక్యము కలవారని యనుకొనుఁడు. కైకా! ఈపాయసపాత్రము నీచేతికిచ్చెదను. నీవేపంచి యిచ్చుటకు నేనంగీకరించెదను. ఎట్లు పంచియిచ్చెదవో చెప్పుము?

కైక—మేము ముగ్గురము సమముగఁ బంచుకొందుము.

దశ—అట్లుచేయునెడల నీయక్కలయందేమి యాధిక్యమును గనఁబఱచినదానవగుదువు. అదితప్పు. కౌసల్యా! నీవు పంచునెడల నెట్లు చేసెదవు?

కౌ—అందఱకంటెఁ జిన్నచెల్లెలగు కైకకుఁ బెద్దభాగమిచ్చి సుమిత్రకు నంతకంటెఁ దక్కువనిచ్చి యంతకంటెఁ దక్కువభాగము నేను దీసికొనెదను.

దశ—సుమిత్రా! నీవు పంచునెడల నెటుచేసెదవు?

సుమి—(నవ్వుచు) నాకేమియునుంచుకొనకుండ నీయిద్దఱకు చెఱియొకసగమిచ్చెదను.

దశ—నీకో!

సుమి—పిదప వారిభాగములలోఁ జెఱియొకసగమును బుచ్చుకొందును. (నవ్వును.)

దశ—ఎంతగడుసుదానవు! సతులారా! ఇదివఱకే వృథగ నాలస్యమయినది. ఇఁక నీపదార్థమును శీఘ్రముగ మీరనుభవింపవలయును. పెద్దభాగముఁ దినినదానికిఁ బెద్దకొడుకును జిన్నభాగమును దినినదానికిఁ జిన్నకొడుకును బుట్టునా? కౌసల్య చిన్నభాగము దినినను నామెకుఁ బుట్టుకొడుకు పెద్దకొడుకే. కైకా! నీవు పెద్దభాగమును దినినను నీకుఁ బుట్టుకొడుకు చిన్నవాఁడే. అందుచేనీవు పెద్ద

భాగమునే యిప్పుడు గదా అపేక్షించిన లాభము నాకు లేదు. కౌసల్య వయస్సుచే యోగ్యతచేతను బెద్దది. చిరకాలము తపము చేసినది. పుత్త్రులు లేరని మాయిరువురకంటె నెక్కువకాలము తపించినది. మీయొక్క యనుటచే నీకుం బూజ్యురాలు. అందరికై నీయందు నిరంతరానురాగముగలది. ఎన్నఁడును స్వలాభమును గోరుకొనియుండ లేదు. అట్టియా కౌసల్యాదేవిని నేను మీరు తప్పక గౌరవింపఁదగినది. మనల లోకము మెచ్చును. మనతరువాతివారు మనలఁ గొనియాడుదురు. కైకా! మనసులో నేమియుంచుకొనకుము. పవిత్రమైన ముహూర్తము దాటి పోవుచున్నది. అట్లు తలవంచుకొనుట కాదు. నీచేయి నిటు దెమ్ము. కౌసల్య చేయి పట్టుకొనుము.

కైక—(అట్లు చేయును.)

కౌ—చెల్లెలా! నేను వయస్సుచేఁ బెద్దదాననయినను నీవే నాకంటెఁ బెద్దదానవుగ భావించి నిన్ను గౌరవించుచున్నసంగతి నీ వెఱుఁగుదువుకదా! అట్టిచో ననవసరముగ నీబాధయేల? నీయిష్ట మెట్లో యట్లు కానిమ్ము.

కై—నేను దొందరపడి యేమయిన నిన్న నీయెడల క్షమింపుము. (కౌసల్యను గౌఁగిలించుకొనును.) అక్కా! సుమిత్రా! నిన్నుఁ గూడ నిట్లే కోరుచున్నాను.

దశ—సెబాస్! కైకా! నీకు కోపమెంత శీఘ్రముగఁ గల్గునో ప్రసన్నతకూడ నంత శీఘ్రముగనే కలుగును. వెఱ్ఱికోపమెటులో వెఱ్ఱి దయయునటులే. ఈ పాయసకలశము నీచేతిలో నుంచుకొనుము. ఇదిగో పంచుచుంటిని. కౌసల్యా! నీకు దీనియం దర్ధభాగము.

కౌ—మహాప్రసాదము.

దశ—మిగిలిన యర్ధభాగము రెండుభాగములు చేయుచున్నాను.

(చేసి) ఇదిగో ! ఒకభాగము సుమిత్రా ! నీది. (సుమిత్ర కిచ్చును.)

సుమి — మహాప్రసాదము.

దశ — మిగిలిన భాగమును నీవు దీసికొందువా?

కైక — సుమిత్ర నాకంటె బిడ్డదయినందుల కామెకు నాకంటె కొంచె మధికభాగము కావలదా ?

దశ — అట్లయిన నేమిసేయవలయునంటివి ?

కైక — నావంతు రెండు భాగములుచేసి యొక భాగము సుమిత్రకిమ్ము.

దశ — సెబాసు ! కైకా ! సుమిత్రా ! నీవనిద్దఱు నీకు రెండు వంతులు వచ్చినవి. తీసికో. నీకిద్దఱు కొడుకులు గలుగుదురేమో ?

సుమి — (తనలో) ఇద్దఱు పుత్రులయినసరే ! అనేక శిరస్సులుగలవాఁడయినసరే. కొడుకు పుట్టినఁజాలు.

కైక — నేను యెక్కువభాగమును దీసికొందును.

దశ — కైకా ! నీవు సంతుష్టినొందితివా ?

కైక — ఆఁ.

దశ — ఉత్తరక్షణమునుండి మనకు ముచ్చటలపై ముచ్చటలు, వేడుకలపై వేడుకలు. పండుగలపైఁ బండుగలు. ఇక్కడకు మనస్సు శాంతి వడినది. సతులారా ! మీరింక భుజింపరేమి ?

కౌ — ఇక్కడనేల ? భోజనశాలలోనికిఁబోయి యక్కడ కలిసి భుజింతుము.

దశ — సరే. పోదము రండు.

(నిష్క్రమింతురు.)



శ్రీ

కల్యాణరాఘవము.

ద్వితీయాంకము.

(ప్రదేశము—వీధి. ప్రవేశము—కావేరి, రుచిర.)

కావే—రుచిరా! వేగరా! అట్టు లడుగులో నడుగు పెట్టెదవేల?

రుచి—మాయమ్మ కైకమ్మకుఁ గడుపుచేత మందగమనము వచ్చియుండ నాకుఁ గాలిపైకురుపుచే వచ్చియున్నది.

కావే—ఇట్టిస్థితిలో నేల తిరుగుచున్నావు?

రుచి—కురుపుకంటె దొరసాని యెక్కువ నంపుచున్నదమ్మా.

కావే—మా కౌసల్యకుఁ గడుపు రాలేదా? సుమిత్రకుఁ గడుపు రాలేదా? కైకమ్మ పిత్రిద్దఱకంటె నెక్కువసుకుమారియా? తానంత "అన్ను ఉన్ను"ఁ బడుచున్నదఁటేమి?

రుచి—కావేరమ్మా! చెప్పిననమ్మవేమో కాని చూడు! ఎవరితోడ నయినఁ దిరుగ ననఁబోకుసుమా! నాతోడే సరి. ఇదిగో! ఆ పాయసముఁ దిన్నమరునాఁటియుదయమారంభము. ఒక్కటే వేవిళ్ళు! విక్తి, విరామము లేదు. ఇటుగుటుక. అటు "టెక్కు" వెలుతురుకంటెఁ బడుటకు వీలులేదుగదా! ఎవ్వరిని జూచిన ససహ్యతగదా! ఇదిగో

మగఁడసలుగ నాలాగునఁ బ్రాఁకులాడెడిదిగదా! ఇప్పుడతఁడసలుగ పట్టి గొంగళిపురుగు. రోకటిబండ. ఆ మహారాజు—పాపము. ఆతనిఁ జూచిన జాలియగును—తన్ను భార్యదగ్గరకు రానిచ్చునట్లు చేయుమని నన్ను బతిమాలుచున్నాఁడు.

కావే—ఇదేమి చోద్యమమ్మా! నెలలునిండిన తరువాతఁగూడ వేవిళ్ళేమిటి? నామేనత్త కేడు నెలలుండునప్పటికే యాయాసనాడుకూడ పోగొట్టి పోయినది. ఇది మఱియుఁ జిత్రముగనున్నది. ఏమి కౌసల్యమ్మగారమ్మా! ఇది సఱకాలాగున దుబుకుమనలేదుగదా! కాని నీవిప్పుడెక్కడకు వెళ్ళుచున్నావు?

రుచి—సెనగపులుసుకంటెఁ బుల్లనిదేదయినఁ దోయి తెమ్మన్నది. ఎవరినిందుకుఁ గూర్చి యడిగినవారే నవ్వుచున్నారు. చూడు! మనలో మనమాట. నన్నుఁ జేరఁదీసిన యయ్యవారలేమనెనో వింటివా? కైకమ్మకంటె గయ్యాళి లభించినప్పుడదికూడ దొరకునని నాఁడు.

కావే—సెనగకంటె పులుసుమించిన యెడల ననికూడఁ జెప్పినాఁడా? ఆతనిమాటలెనతై యెఱుఁగదు! కాని సెనగపులుసుకంటె బుల్లని వస్తువేదో నేనుఁ జెప్పెదను, ఉండు. నోటిచివర నాడుచున్నది. ఏదో ఘృతమునమ్మా! స్త్రీలకొఱకు ముఖ్యముగఁ జేయఁబడినదఁట! మినుల రుచిమించునఁట ఆ నడుమ నూరిలో నమ్మలక్కలందఱు చెప్పుకొనినారమ్మా! ఏదో ఘృతము. ఊ—ఉండు! పుల్లకవిఘృతము.

రుచి—అబ్బే! అది ఘృతముకాదు. వేవిళ్ళచేత మా దొరసాని రుచిగ్రహణశక్తి యెట్లున్నదో విద్యావిహీనతచేత మా యయ్యవారి గుణగ్రహణశక్తి యట్లున్నది. అది పుల్లకవికృతము. పుల్లకవిచేఁ జేయఁబడిన వైద్యగ్రంథమో వల్లకాడో. అది తెచ్చి మూఁడవరాణీగారి మూతికిఁ గట్టెదనందువేమి?

కామే—చెఱువుకొన్నవారు మీరెక్కడ గట్టుకొనిన గట్టు కొందురు; నాకెందులకమ్మా! నేను బోయెదను.

రుచి—వదినా! కోపమా! ఎప్పటికిఁ బోదలఁచితివో చెప్పవా!

కామే—చెప్పుటకు రహస్యమేమున్నది? మాయమ్మ వసిష్ఠ భగవానుని యాశ్రమమునకుఁ బోయి వారెప్పుడున్నారేమో కనుగొనిరమ్మన్నది.

రుచి—ఎందులకో!

కామే—నాకుఁ దెలియలేదు.

రుచి—పురుడు శీఘ్రముగ రానైయున్నదని సందేహముచే సుఖముగా నింటనున్నారో లేదో కనుగొనుమన్నదేమో?

కామే—పురిటికిఁ గావలసినది మంత్రసానియా? మహర్షియా?

రుచి—అదేమిమాట! శిశుజన్మకాలనిర్ణయము మొదలగు పనులకు సుముహూర్తముగా నుండవలదా? కాని మీయమ్మగారిప్పుడేమి చేయుచున్నారు?

కామే—నేనిటు వచ్చుచుండఁగనే మా చెల్లెలిని బిలిచి "రాజుగారి నిటకురమ్మని కోరితినని చెప్పుము." అని దానితోఁ జెప్పెను.

రుచి—సరి! ఇంకనేమి. నేననినదే నిజము. ఈసరికి రాజుగారామెయొద్దకు వచ్చియుందురు. కావున నీవు వేగ పొమ్ము. నేనును బోయి యెవరో యొకపిల్లని వస్తువును దీసికొని పోయెదను.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.



ద్వితీయాంకము.

ప్రదేశము—కౌసల్యాంతఃపురము.

ప్రవేశము—దశరథుఁడు, కౌసల్య.

దశ—ఏల ?

కౌస—వంగి మీపాదములను శిరమున నద్దుకొనుటకు నాకు మిగుల కష్టముగనున్నది. అందుచే దయచేసి మీపాదములను నా తొడలపైనుంచుఁడు. చేతులనెత్తి కన్నుల కద్దుకొందును.

దశ—ప్రాణప్రియా ! నీవిప్పుడటులు చేయకున్న నేమి ?

కౌస—నాథా ! (గద్గదికతో) ఏమియు లేదు.

(కన్నుల నీరుంచుకొనును.)

దశ—ఆ! ఆ! అదేమి కౌసల్యా ! ఎందులకు ? (మొగము నెత్తి కౌఁగిలించుకొని) హా ! ప్రాణప్రియా !

గీ. చెప్పవా! చెప్పవా! నీవు ♦ గొప్పకనుల
కొలుకులను వేఁడి కన్నీళు ♦ లొలుక నేల ?
చెక్కు లెఱుపెక్కనేల ? ♦ సీత్కృతులఁ బె
దవు లొడుల నేల గుండెల ♦ దడయు నేల ?

కౌస—(దైన్యముతో) నాథా ! నాకేమియుఁదోచుటలేదు. లోపలనేమియో యావేదనముగనున్నది. గర్భముననేదియో తళుక్కుమని ప్రవేశించినట్లునది. కనులు చీకటులుగ్రమ్మినవి. అమితముగ

భయము వయిచుచున్నది. నాథా! నేను సిగ్గువిడిచి చెప్పుచున్నాను. లోపల నేమో యట్టిట్టి యంతయు వ్యాపించుకొనిన నెదుగుచున్నట్లున్నది. నాప్రాణము లెట్లాగునో తోఁచదు. నాగర్భముననున్న మీ తేజస్సు నెట్లుకాపాడుకొందునో! అందుచేమీతో నాలుగు మాటలు చెప్పి మీకు నాకడసారి నమస్కారము నర్పించుకొనఁదలచి—

(ఏడ్చును.)

దశ—సీసి వెఱ్ఱిదానా! ఇదిగో! ఇటుచూడుము.

కౌస—[illegible] రాఘుఁడు. విశేషముగ మాటలాడ లేను. నేను గాపురమునకు వచ్చినదిమొదలు మీయెడం బహుభక్తివిశ్వాసములతో సంచరించుచుంటిని. మిమ్ము నాభూలోకదైవముగఁ బూజించుకొనుచుంటిని నానమ్మకము. పొరపాటునైన నేమైనఁ దప్పులొనరించియుండిన యెడల దయార్ద్రబుద్ధితో క్షమింపఁగోరుచున్నాను. ఇదిగో నమస్కరించుచున్నాను.

దశ—చాలుచే. ప్రాణప్రియా! చాలు. ఇటురా! నాతోడ పైఁ గూర్చుండుము (భార్యనట్టుకూర్చుండఁబెట్టుకొని) నీవిట్టులఁ బడదగునా? భయమేల?

(తనలో) సీ. ఆత్మజుఁడు గల్గనేమో య ◆ టంచు నాన
వలనఁ బడని బాములు లేవు ◆ పట్టనట్టి
కాళ్ళు లేవు మ్రొక్కనియట్టి ◆ రాళ్ళు లేవు
మొగ్గనట్టి నదులు లేవు ◆ మున్ను మఱియు.

గీ. వినని పుణ్యకథలు లేవు ◆ కనని తీర్థ
ములును లేవు, చేయని వ్రత ◆ ములును లేవు
బొనరుపని దానములు లేవు ◆ పొక్కిపొక్కి
మొఱ్ఱపెట్టి వేఁడని యే ◆ వేల్పులు లేవు.

గీ. యజ్ఞదేవ ప్రసాద మా ♦ హాత్మ్యమునను
జింతలడుగంటెనంచు నెం ♦ చితిని గాని
సతులు గర్భధారణకళా ♦ వతులు గాఁగ
నిప్పుడొకనూత్నచింత వే ♦ ధించుచున్న.

సీ. అంతంత మొగములై ♦ యంతంత ముక్కులై
యంతంత యుదరంబు ♦ లైన వింత
యాకారములతోడ ♦ నేను ముక్కులఁబోలె
పలుచపల్చని వెల ♦ వెలలతోడ
నిదుర మబ్బులతోడ ♦ నిట్టూర్పుబుసతోడ
నీరుపట్టినకాళ్ళ ♦ బూరతోడ
మెల్లమెల్లనెదురీఁత ♦ యలపులసొలపుతో
గాజుకాయలవలెఁ ♦ గానఁబడుచు
గుత్తుకుత్తను నిల్లాండ్రి ♦ గోడుచూడ
గుండెలు పటాలుమనుచుండు ♦ రెండుతలలు
నెప్పుడేర్పడు నెప్పుడు ♦ గుప్పుచప్పు
ననుబయటఁబడువారమో ♦ యనెడుపగను.

గీ. ఏకసతియున్నవానికే ♦ యింతబాధ
యనఁగ ముగురున్నవాబ్రదు ♦ కడుగ నేల?
ఉవిదలెందరున్నను సౌఖ్య ♦ మొకటెకాని
కుడుచు కష్టంబులెన్నియో ♦ నుడువనగునె?

గీ. ఇదియె తొలిచూలు వయసు గ ♦ తించువెనుక
రాక రాక యబ్రముగాఁగ ♦ బ్రాప్తమయ్యె
నేమగునోయంచుఁ గౌసల్య ♦ యిట్లువగచు
గోల! రెఱుఁగదు; సుకుమారి ♦ కోమలాంగి.

(ప్రకాశముగా) ప్రాణప్రియా! నీకేమియు భయము లేదు. దైవ కటాక్షమునఁ గులగురులగు వసిష్ఠభగవానుల యాశీర్వాదమున నీవు సుపుత్త్రుని నేఁడో ఱేపో కాంతువు.

కౌ—ఱేపటివఱకు నేనీబాధ పడుచుండవలసినదా? ఆ! నావలనఁగాదు.

దశ—(కౌసల్యను ముద్దిడుకొని)

గీ. వార్ధకము దరిసెకు సం • ప్రాప్తమైన
చూలు పుణ్యమాయని ముద్దు • రాలితనపు
నీదు ముద్దులుఁ జూలుకంటె, • నెఱిసొగసులు
మురిపములఁ గాంచి తిరుగ ను • ప్పొంగుచుంటి.

కౌ—ఇప్పుడు పరిహాసించుచుంటిరా?

దశ—ప్రియురాలా! క్షమింపుము. ఇప్పుడు నేఁజేసిన పరిహాసమునకు నీకొడుకు చేయిఁబట్టుకొని యిట్టెయిట్టె ముందున నన్నుఁ దిట్టింతువుగానిలే. చూడు. (కడుపుపైఁ జేయివైచి)

గీ. కడుపులోఁ జిన్నిబుడుతఁడు • దుడుకుదుడుకు
మను చనీటిలో మత్స్యంబు • ననువుఁదోఁప
దళుకు తళుకని స్ఫురియించి • తుళకరించు
మేఘగర్భస్థమగు నెఱి • మెఱుపువలెను.

కౌసల్యా!

గీ. ఎగుమొగంబగు గర్భంబుఁ • దిగఁబడియెను
డొక్కలెత్తును బాసి లోఁ • తెక్కెఁ గడుపు
బడిబడిగ బిగబట్టెను • ముడుగులివిగో
క్రుంకె వడిగ నే ప్రసవింతు • వింక నేమి?

నీవు రేపటివఱకు నుండనక్కఱలేదు. ఈదినముననే శుభప్రసవమగు చువుగాక ! నీదాసి యొవతెయయిన నక్కడనున్నదా ?

కౌ—అందఱను బంపివయిచితిని. ఏల ?

దశ—ఏలయందువేల ? పిలిపింపవలసినవారిఁ బిలిపించి, వలసిన సన్నాహమంతయుఁ జేయింపనక్కఱలేదా ?

కౌ—తొందరపడకుఁడు. ఎవ్వరిని బిలిపింపవలదు. ఇఁక కొంత సేపు చూతము.

దశ—ఇంకఁ జూచున దేమి. (గట్టిగ) కావేరీ !

(నేపథ్యమున) బాబూ ! వచ్చుచున్నాను.

కౌస—దానితో నిందుకొఱకని చెప్పెదరాయేమి ? వలదు.

దశ—దాసికయినఁ దెలియకుండ నెటులు ?

కౌ—ఇప్పటినుండియునా ? ఈదాసుల చెవినిఁబడిన ముక్క నీటిపైఁబడిన నూనెచుక్క.

దశ—అటులయిన యిప్పుడేమి చేయుమంటివి ?

(నేపథ్యమున) అమ్మా! లోనికిరావచ్చునా ?

కౌస—కావేరీ ! రావచ్చునుకాని నీవిచ్చటకువచ్చి చేయున దేదియులేదు. జపమగునెడలఁ బూజ్యురాలగు నరుంధతీదేవిగారిట కొకసారి దయసేయుదురేమో కనుఁగొనెదవా ?

దశ—(నిమ్మళముగ) జపము వదలియయిన శీఘ్రముగనని చెప్పరాదా ?

(నేపథ్యమున) అమ్మా! పోయి చెప్పెదను.

కౌ—సరే.

దశ—వసిష్ఠభగవానున కెప్పుడు వార్త నంపుదము.

కౌస—ఆమె పెద్దది. మిగుల(దెలిసినది. వచ్చినతరువాతనన్ని యేర్పాటులును సందడిలేకుండ నామెయే చేయును.

దశ—సంతోషమే. నీకింక భయమేమియు లేదుకద.

కౌస—లేకేమి! ఇప్పుడంత బాధ లేకుంటచే స్థిమితతగనున్నాను. ఇదియంతయు(గడచి గట్టెక్కి తిరుగమీతో సుఖింప(గలనా?

(నేపథ్యమున) ఆ! ఆ!

దశ—ఆహా! వింటివా? ఎట్టి సదుపశ్రుతియయినదో.

కౌ—కావేరీ! ఆ. ఆ. యనుచున్నావేమి?

(నేపథ్యమున) దేవిగారు మహారాజుగారియొద్దనేయున్నారా? యని రెండవరాణిగారి దాసిగంగ చేసిన ప్రశ్నమునకు ఆ. ఆ. యనుచున్నాను.

కౌ—భగవతియగు నామెతో మనవి(జేసితివా?

(నేపథ్యమున) ఆ, వచ్చెదననినారు.

కౌ—తొందరగ దయసేయుమని చెప్ప లేదుకద.

(నేపథ్యమున) ఉ. హు.

కౌ—సరే. పొమ్ము. నాథా! నాచెల్లెలు సుమిత్ర నన్ను(జూచుటకయి రా(దలచి దాసిచేవార్త నంపియున్నదికాబోలు. నేను సెలవు తీసికొనివెళ్ళనా?

దశ—నీవు వెళ్లుటయేల? ఆమెయే యిక్కడికు రా(గూడదా?

కౌ—సరి.సరి. చాలులెండు. నాథా! నేనొకరహస్యపుమాట నడిగెదను. చెప్పెదరా?

దశ—తెలిసినయెడల.

కౌ—సుమిత్రగర్భము కైకమ్మ నాగర్భములవలె లేదేమి?

దశ — లేక ?

కౌ — మిగులఁ బెద్దదిగానుంటయే కాక యాకృతిచేఁ గూడ వింతగ నున్నది. ఈపక్కను బెరిగియున్నది. ఆపక్కను బెరిగియున్నది. బొంతయరఁటిపండువలె నడుమ గొంచెము వెలితిగనున్నది. ఎందుచేత?

దశ — ఆమె కవలపిల్లలను గాంచుననితోఁచుచున్నది.

కౌస — అమ్మయ్యో! ఇద్దఱుపిల్లలే. నాకొడలు జలదరించుచున్నది. ఏమండి నేనడిగిన ప్రశ్నమునకుత్తరము చెప్పకపోయితిరి?

దశ — ఉపశ్రుతియే చెప్పినది.

గీ, నీదు నునుఁదొమ్ము తలగడ ♦ మీఁదఁ దలయు
నాదు నెదపైనఁ గాళ్ళుంచి ♦ నీదు సుతుఁడు
పండి యెడనెడఁగులికి యుం ♦ చుండఁ గలసి
యతని జోకొట్టుచును సుఖ ♦ మందగలము.

అంతకంటె మనకిఁకఁ గావలసిన దేమి?

కౌ — అంతవారమగునెడల నిఁకఁ గావలసిన దేమి? నాకుఁ గొంచెము కష్టముగనున్నది. నేనింకఁ బోవుదును. (పోఁబోవుచు) వైకుంఠవాసా! నాహృదయముననుండుము. గురు వసిష్ఠ భగవానుఁడా! నమస్కారము.

(కన్నులనీరు పెట్టుకొని) ప్రాణనాథా! నమ—స్కా—

దశ — ప్రాణకాంతా! వలదు. నీవు నమస్కరింపఁదు నేనే నీకు నమస్కరింతును. (తనలో)

గీ. కష్టములకోర్చి మృతికిఁజం ♦ కక యపార
సర్వసృష్టి మహాతంత్ర ♦ సారసరణి
చిన్నతన బొజ్జని ముడుచు ♦ కొన్న గర్భ
వతియె ప్రత్యక్ష పరమ దై ♦ వంబుగాదె

శ్రీ శేషశయన పరబ్రహ్మణే నమః (నమస్కరించును.)

కౌ—(మోమెత్తి తేరిపాఱఁ జూచును.)

దశ—సతీ! అట్లు నిశ్చలముగఁ జూచెద వేల?

(తనలో) గీ. కసరినను దీండ్రపడినను ♦ కైకయాజ్ఞ
భీతిమన్నించి తనమాట ♦ వినకయుండి
నను జలువచూపు వలపుల ♦ నవ్వుపూలఁ
జల్లు నీమె జ్వాలల వెదఁ ♦ జల్లు నేల?

(చేయిఁ బట్టుకొని) కౌసల్యా! మాటలాడవేమి? ఇట్లు రోజెద వేల!

కౌ—(దశరథునిద్రోసివయిచి) ధనుస్సు! ఏదీధనుస్సు—
హా! హా! హా!

(చేయి విదల్చుకొని అట్టహాసము చేయును.)

దశ—హాహాహా! ఇది యేమి?

గీ. మోవి కెలఁకుల దాటిపైఁ ♦ బోని చిన్న
మొలక నవ్వుల నను, కతి ♦ గోలుకు లెడలి
పోని చూపుల ముగ్ధని ♦ ప్పాలను గుఱిసి
యట్టహాసము సేయు, వీ ♦ రాగ్రణివలె,

గీ. అంగుళుల యుంగరములై బ ♦ ర్వించు నోలు మ
నబల, యిల్లాలు, చూలింత ♦ రాలు, నన్ను
భీకరాసురహారుని ను ♦ ద్వాత్తుగాఁగ
గోటికోన విరాచె నిది యేటి ♦ పాటవంబొ!

ఈ వీణయో! కేళికాబ్జమో? ♦ ప్రాణనాథు
నడిగెదః పాదయుగ్మకమో! చిత్ర ♦ ఫలకమొకో!
దయాశుదానికి ధనుసేల! ♦ యక్కటకట!
కౌ—త్రికింతలో మతి చలి ♦ యింపఁగలదె?

ఇది సమాసన్నప్రసవసూచకములు తోఁచుట పాటుకాదు. ఏదయిన భూతా వేశించి యుండవలయును, లేదా పెద్దలో పేరటాండ్రో మ్రొక్కు కొందురు. ఏవయిన మీఁదుఁ గట్టవలసిన యెడలఁ గట్టుకొందురు. శిశువున కెవరి పేరు పెట్టుకొనుమన్న వారిపేరు పెట్టుకొందురు. ఓకుల దేవతలారా! ఓపితృదేవతలారా! మీయారాధనమున నేమయిన కొఱంతగావించియుండిన యెడల సన్నుక్షమింపుఁడు. మీకోరికలేవో దయచేసి స్వప్నరూపమున వెల్లడింపుఁడు. అంతేకాని

గీ. అనువదగు వేళ యేకులు ♦ మొఱఁడు గాఁగ
నున్నకల్పై మాంధవృక్షపుఁ ♦ జన్నిచిగురు
పెట్టనున్నది, తతదయా ♦ నృష్టిఁ జేసి
పెంచుకొనుఁడు, మీయదిమీరు ♦ పెరుకఁదగునె?

(ప్రకాశముగా) కౌసల్యా! (దరిఁ జేరఁబోయి) ఆహా! తిరుగఁ బ్రోచి వచ్చిన నెక్కడఁ బడిపోవునో?

గీ. అసురరణరంగములను బా ♦ కారి వెన్నొ
సంగుపట్టుల ప్రబలర ♦ క్షఃపిశాచ
ఖండనోద్దండతాభిము ♦ ఖ్యాంబు గాంచు
నేను సతిఁ జూడఁ జాల మో ♦ మెత్తి యహహా!

ఆహా! నాసతియేమి దివ్యదర్శనమిచ్చుచున్నది!

గీ. పరమగుచు, నగాధమగుచు ♦ పరివిమలంబు
నగుచు, దుర్నిరీక్ష్యమగుచు ♦ నమితమగుచు
వర్ణనాతీతమగుచు దు ♦ ర్గ్రాహ్యమగుచు,
నొక మహాతేజమంటఁ గాంచు ♦ చున్నదహహా!

కావేరీ! కావేరీ!

(నేపథ్యమున) బాబూ!

దశ—వసిష్ఠ భగవానుని శీఘ్రముగ దయ సేయుఁడని చెప్పి వెంటఁబెట్టుకొనిరా ! వెళ్ళితివా ?

(నేపథ్యమున) ఆ !

దశ—నాకు మతి లేదు. చైతన్యమే లేనట్లున్నది. వైకుంఠ నిలయా ! పన్నగశయనా ! నాతండ్రీ ! ఏమియీ మాయ! ఏమియుఁ దోచకున్నది. ఎవరిదో కాలిచప్పుడగుచున్నది. గురువులవారువిచ్చేయు చున్నారు కాఁబోలు. (కొంచె మెదురుగఁబోయి) మహాత్మా ! దయ సేయుఁడు.

[వశిష్ఠుఁడు ప్రవేశించును.]

దశ—మహానుభావా ! నమస్కారము. మహాసముద్రమున బడియున్నాను. కౌసల్యవంకఁజూడుఁడు. అదేమి ?

వసి—(నవ్వుచు) మహాసముద్రమున నీవుబడియుండుట కాదు. మహాసముద్రమునఁ బడియున్నయాతఁడు మనయింటికింక విచ్చేయును. ఈదినమే సుదినము నీబ్రదుకంతయు నిందుకొఱకే! నాజప మంతయు నిందుకొఱకే !

దశ—మహాత్మా! కౌసల్యకేమియు నాపత్తులేదుకదా ?

వసి—(నవ్వుచు) దేవతలయాపత్తులిఁక నణఁగిపోవును. ఋషుల యాపత్తులింకదీఱును. లోకములయాపదలు మాయమగును.

కౌ—(పీఠమునుండి దుమికి) రే ! సకలసురనికరసుఖరమా సమారంభ విమర్దనా ! రే ! సకలపవిత్రమహర్షిజాల జపతపోభంగ సమాచరణ సాహితీసనాథా ! సాధుసాధ్వీయూథ బాధాచరణ విదగ్ధా! సత్యదయాశౌచ ధర్మశూన్యా ! మహామాయావీ ! రే ! లోకకంటకా ! రాక్షసాపశదా ! కుంభకర్ణాగ్రజా ! రావణాధమా ! తాదికో ! నీమరణమింక నిశ్చయము ! పుత్త్రపౌత్రకళత్రబంధుమిత్ర

పరివారసహితముగ నీచావు సమీపించినది. ధనుస్సేదీ! తమ్ముఁడా! ధనుస్సు—

వసి—సెభాస్ ! వినఁదగినమాటలువినఁబడినవి. ఈకర్ణములు పవిత్రములయినవి.

దశ—మహర్షి చంద్రమా! ఇదియేమిటి? అయ్యయో! ఆ పీఠము పైనుండి క్రిందకు దుమికెను. గర్భమేమగునో? గుండెలదరి పోవునట్లే మాటలేమిటి?

వసి—రాజచంద్రమా! ఏమియుఁ జరియకము. ఒక గడియలో నింక భగవంతుఁ డవతరింపఁగలఁడు. ఆతనిముందు చర్యయే యిప్పుడు వెల్లడింపఁబడినది. అదృష్టవంతులలో నగ్రగణ్యుఁడవునీవే! నింద్యమగు పురోహిత వృత్తి నవలంబించి నీయింటనింతకాలమునుండి పడికాపులుపడుచు నేనుండుట యీమహాసుదినముకొఱకే.

దశ—తానేయింకఁ బుట్టలేదుకదా! తమ్ముఁడా! ధనుస్సేదీ యనుచున్నాఁడేమి? రావణు నీతఁడు వధియించునా?

కౌ—(పండ్లుకొఱుకుచు,గట్టిగ) వధియింపక-ఇంకను పేకు.యా! ధనుస్సు. ధనుస్సు. హా! హా! హా!

(విఱుచుకొని క్రిందఁబడును.)

దశ—అయ్యో! అయ్యో! (కౌసల్యనుబట్టుకొని) కౌసల్యా! కౌసల్యా! మహర్షి చంద్రమా! ఇదియేమి?

వసి—మరేమియు జడువకుము. గర్భముననున్న మహాతేజమామె భరియింపలేక పోవుటచేనట్లయినది. తొందరలేదు.

దశ—కౌసల్యా! కౌసల్యా! ఇంకనుస్మృతిరాలేదు. గురూత్తమా! ఏమిగతి?

వసి—నాకమండలూదకము నీమొహముపై కొంతచల్లెదను. (అట్లు చేసి) కౌసల్యా !

(కౌసల్య లేచును.)

(కౌసల్య అటునిటు తొట్రుపాటుతోఁ జూచి)

దశ—ప్రాణకాంతా! నీకిపు డెట్లున్నది? ఇదిగో అటుచూడుము. వారెవ్వరు ?

కౌస—పురుషోత్తమా! నమస్కారము. నాథా! అట్లడిగెద రేమి ?

వసి—(అపవారించి) రాజోత్తమా! ఆమెకిప్పటివృత్తాంతము తెలియనీయక పోవుటమంచిది. వెంటనే సూతికాగృహమున కామెను బంపుము.

దశ—కావేరీ !

(నేపథ్యమున) బాబూ! వచ్చుచున్నాను.

వసి—రాజా! నీవుకూడ లోనికిఁ బోయి తద్గృహసమీపమున నుండి శిశూదయమగు వెంటనే యొకగంట వాయింపఁ బంపుము. నే నిచ్చట నేయుందును.

దశ—తామొక్కరే యిక్కడ దయచేసియుందురా ?

వసి—నాశిష్యునిరమ్మని చెప్పి వచ్చితిని.

దశ—కావేరీ! ఇంక రావేమి ?

(నేపథ్యమున) అరుంధతమ్మగారు వచ్చినారు. ఆమెకుఁ బూజా మందిరములోనికిఁ దారిచూపుచున్నాను.

దశ—సంతోషమే! నీవిక్కడకు రానక్కఱలేదు. నేనే కౌసల్యనటకుఁ దీసికొని వచ్చెదను. మహానుభావా! సెలవా ?

వసి—మంచిది.

దశ—(కౌసల్యనుబట్టుకొని) దేవీ! నీగర్భమున కెక్కడను దెబ్బతగిలినట్లు లేదుకద. అంతయు సరిగనున్నదికద?

కౌస—(అపవారించి)ఏమియు లేదు. ప్రాణప్రియా! నీకు మహాతేజస్సంపన్నుఁడగు పుత్త్రుఁడు కలుగునని గురువుగారు మంగళాశాసన మొనర్చిరిసుమా!

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

వసి—రెండుయామముల వేళ కావచ్చినది.

గీ. తనకులంబునఁ దనకంటె ♦ ఘనసమగ్ర
విమల తేజోవిరాజిత ♦ విగ్రహంబు
పుట్టివంశంబునకు వన్నెఁ ♦ బెట్టననుచుఁ
బద్మబంధుఁడు నడునింగిఁ ♦ బ్రబలియుండు.

శిష్యుఁడు—(ప్రవేశించి) ఇదుగో శిష్యుఁడు, గురువుగారు నాకొఱకు పైకిఁ జూచుచున్నా రేమి?

వసి—ఓరీ, శుంఠా! నీవు వచ్చితివేల? వాఁడేఁడీ?

శిష్య—నేను మాత్రము శిష్యుఁడనుగానా?

వసి—సరే. కూరుచుండుము. ఈదిన మేతిథియో యెఱుఁగుదువా?

శిష్య—ఏదయిన గొంచెమాధారమున్నగాని చెప్పలేను.

వసి—ఏయాధారము?

శిష్య—ఈసంవత్సరము పంచాంగము చేయుటకుఁ గ్రిందటి సంవత్సరపుఁ గణితము కొంత యావశ్యక[illegible]నాఁటితిథి తెలిసికొనుటకు నిన్నటితిథి తెలియుటఁ గొంత యావశ్యకము.

వసి—నీకింకఁ జదువురాదు. నీకు నావలన నేమియు నుపయోగించునట్లు తోఁచదు.

శిష్య—ఆసంగతి నేనెఱుఁగక పోలేదు.

వసి—అటులయిన మఱియెక్కడకయినఁ బొమ్ము.

శిష్య—అన్ని స్థలములు చూడనిదే యిక్కడకు రాలేదండి. నాపూర్వగురువులందఱు తమరు గట్టివారని చెప్పిరి. నాదురదృష్టమున నన్యథాయయ్యెను. నేనునింకఁ జదువుమానివైచి తపమో, కవిత్వమో మొదలు పెట్టవలయునని యేచూచుచున్నాను. కాని యీమహారాజుగారి పుత్రోత్సవాదులలో నేమయినలాభించు నేమోయని యాసబెట్టుకొనియున్నాను. రాజభార్యలకుఁ దొమ్మిది దాఁటినది. పదిపదునొకండు దాఁటినది. పండ్రెండవమాసము నడుచుచున్నదని తెలియుచున్నది. మూఁడు తొమ్మిదులు కాఁబోలును. అందుచే నింతట దేలునట్లు తోఁచదు.

వసి—అక్కఱలేదు. కౌసల్యాదేవి గర్భమున మహాతేజశ్శాలియగు పుత్త్రుఁడిఁక పావుగడియలో జనింపనై యున్నాఁడు. శుద్ధనవమి పునర్వసూనక్షత్రము. అన్నియు బాఁగుగనున్నవి.

శిష్య—నవమినిఁగూర్చి నాకుఁ గొంచెము సందేహముగనున్నది.

వసి—ఎందుచేత ?

శిష్య—జన్మమనఁగా నింటిలోఁ బ్రవేశము కాదా ? ప్రవేశ నవమి నిషేధముగదా?

వసి—నీమొగము ! ఆమహాతేజ మిదివఱకే దేవీగర్భమునఁ బ్రవేశించినది. ఇప్పుడు ప్రత్యక్షముగుటయే జరుగనై యున్నది.

శిష్యు—ప్రత్యక్షనవమిమాత్రము నిషేధముకాదా ?

(లోనగంటవినఁబడుచున్నది.)

శిష్యు—అద్దీ ! సత్యము, నేను జెప్పినమాట సత్యము.

వసి—ఆగంట నీకుపశుత్రికాదు. అది శీర్షోదయమగువెంటనే వాయించినగంట. దీనినిఁబట్టి తరువాత జాతకచక్రము వేయుదును.

శిష్యు—శీర్షోదయసమయము మనకుఁ బ్రధానము కాదు. మూఁడు దినములక్రింద శీర్షోదయము కాసెండు. అదిమనకు లెక్క కాదు. భూపతన సమయమే ముఖ్యము.

(నేపథ్యమున) ఫిరంగులధ్వనియు ఢంకాభేరీవాద్యములధ్వనులు వినఁబడును.)

వసి—ఆహా ! మంగళవాద్యములు వినఁబడుచున్నవి. భగవానుఁడవతరించినాఁడు. లోకమునకెట్టి శుభదినము సిద్ధించినది ?

గీ. చైత్రమందునశుద్ధ ప ♦ క్షముననవమి
తిథిఁ బునర్వసూ తారను ♦ విధుగురుయుత
గర్కటక శుభోదర్క ల ♦ గ్నమునను బుధ
వారమునను శ్రీహరి యువ ♦ తారమందె.

(నేపథ్యమున) జనులారా ! సందడిసేయవలదు. మీకందఱకు సంతుష్టికరముగఁ బంచిపెట్టించెదను.

శిష్యు—సుమంత్రుఁడు సేవకులచే ఖండశర్కరజనులకుఁబంచి పెట్టించుచున్నాఁడు. నేనుగూడఁ బోయి తెచ్చికొందునా ?

వసి—పో—

శిష్యు—(పోవును)

(నేపథ్యమున) సుమంత్రుఁడా ! యథేష్టముగ నిష్కములఁ

బంధి పెట్టింపుము.

వసి—రాజేంద్రుఁడమాగో! యిటకు వచ్చుచున్నాఁడు.

దశ—(ప్రవేశించి) నమస్కారము.

గీ. అంధునకు నేత్రసంపత్తి • యమరెఁ బుల్ల
విత్తిగి మోడైన చెట్టు పు • ష్పించెఁ గడుపు
కలవగు దరిద్రునకు • రత్నఖనిలభించె
దాసునకుదొడ్డగతిగల్గె • దాపసేంద్ర.

వసి—దాసునకేగాదు దేశమునకంతకని చెప్పుము.

దశ—బాలుఁడు బహుతేజస్వియై యున్నాఁడఁట.

వసి—నీవింకఁ జూడలేదా!

దశ—నాకు దైవసములగు మీరుచూడకుండ నేజూచెదనా? వత్సను శుభస్నానమయినది. నేను గూడస్నానమొనర్చి పరిశుద్ధుఁడనయియున్నాను.

వసి—జాతకర్మాది కృత్యములింక నిర్వర్తింపవలసి యున్నవి.

దశ—కావేరీ! బాలునిట్లు తీసికొనిరమ్ము మహర్షిసత్తములకుఁ జూపింతును.

(కావేరి ధాత్రులలోనుంచి వత్సను దెచ్చును)

దశ—పిల్లవానిని ముందు గురువుగారికిఁ గానఁబఱుపుము.

వసి—రాజేంద్రా! నీవుకూడ జూడుము.

దశ—(చూచుచు) ఎట్లులున్నాఁడు?

వసి—ఇదికన్ను. ఇదిముక్కు. ఇది చెవియని నాకేమియువిస్పష్టముగఁ గానఁబడుటలేదు.

గీ. కనులు మిఱుమిట్లుగొల్పు పు ♦ ల్కలనొసంగి
మోదబాష్పములను వెల్చు ♦ పూర్ణ విమల
శాంతగంభీర తేజంబు ♦ స్వల్పపూర్వ
పరిచయముగల యదిమొ చూ ♦ పట్టె నాకు.

దశ — గురువర్యా! అదియేమి? ఇంతపిల్లవాఁడు విస్పష్టముగఁ గానరాఁడనుచున్నానేమి?

ఆ. వె. అరగమూయునపుడె ♦ యంతెంత సోకనుల్
విప్పినప్పుడెంత ♦ గొప్పలగునొ?
మాటగాఁగ బాఁడు ♦ బుడుతఁడింతగనుండ
సాగియుండెనెంత ♦ సోగయగునొ?

గీ. మెఱుఁగుఁ జామనచాయల ♦ పొంగుఁగుతోడ
డంబుమీఱెడు గుండ్రిగ ♦ ద్దంబుతోడ
ముద్దులనుమూట గట్టెనె ♦ మొగ్గముతోడ
నితఁడు నయనాభిరాముఁడై ; ♦ యెసఁగునాకు.

గురువర్యా! ఈతనికేమిపేరు పెట్టినబాగుగనుండునో తెలిపెదరా?

వసి — నీవు సూచించుచునేయుంటివికాదా? ఈతఁడు సర్వజన నయనాభిరాముఁడు. కావున రాముఁడని పేరు పెట్టుము.

దశ — తగినపేరు సెలవిచ్చితిరి.

వసి — ఈతఁడు ముందుచేయు లోకోపకారక కృత్యములను బట్టి యాపేరింతకంటెఁ దగియుండఁదలఁచియున్నది.

దశ — అంతయు దమ యనుగ్రహము. సుమిత్రయుఁ గైకయు బాలుఁ గాంచిరా?

కావే — సుమిత్రమ్మగారు చూచినారు. కైకమ్మగారు చూడ లేదు

దశ—ఎందుచేత ?

కావే—ఆమె బద్ధకముగా నున్నారు.

వసి—రేపటిదినమున నీసరికి రెండవపుత్త్రునెత్తికొనియుందువు జాతకర్మమున లాలసింపఁదగదు. లోనికి విహారమ పొందుము. నేను స్నానము నొనర్చి వచ్చెదను.

దశ—చిత్తము !

(అందఱు నిష్క్రమింతురు.)





శ్రీ

కల్యాణరాఘవము.

తృతీయాంకము.

ప్రదేశము—సరయూనదిగట్టు.

పరివేశము—విశ్వామిత్ర శిష్యుఁడు నారాయణుఁడు,

వసిష్ఠ శిష్యుఁడగు శంకరుఁడు.

శంక—నారాయణుఁడా! మనముగలసియెంతకాలమైనదో?

నారా—శంకరా! శ్రీరామ జనోత్సవములకు మహారాజాహూతులగుమావిశ్వామిత్రగురువుగారితో నేనిటకువచ్చినప్పుడునిన్నుఁ గలసితిని.

శంక—ఎన్ని వత్సరములైనదో — ఇరువది వత్సరములైయుండునా ?

నారా—అబ్బే ! పదుమూఁడు వెడలి పదునాలుగు జరుగుచున్నదో—పదునాలుగు వెడలి పదునయిదు జరుగుచున్నదో ?

శంక—ఇంతే—కాలము నాచదువువలె నింత మెల్లఁగ నడచుచున్నదే.

నారా —

గీ. బాలుకంటెఁ గాలంబుతోఁ • బేలువలెను
బ్రాఁకు ఘనతయందలి యాస • బాలుఁడుంట;
వృద్ధుకంటెఁ గాలంబు ప • ర్వెత్తు లేఁడి
కీర్తిఁ జావునందలి భీతి • వృద్ధుఁడుంట.

శంక — నీవనుమాటకొంత నిజములాగుననేయున్నది. మా గురువుగారయిన వసిష్ఠుని రాముఁడు జన్మించి యెంతకాల మయినదని యడుగ "నేఁడే! మొన్న మొన్ననే కాదఁటరా!" యని యాతఁడనెను.

నారా — కానియప్పటియుత్సవములుబహుదివ్యముగ జరిగినవి.

శంక — దైవవశముచే రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల జన్మోత్సవము లొక్క సమయముననే వచ్చినవికావున నంత వేడుకగ జరిగెను. వేనిమట్టునకదివేఱుగ జరిగియుండునెడల నీవేడుక జరిగియుండునా?

నారా — వీరిలో భరతలక్ష్మణులిద్దఱు కవలలా!

శంక — తెలివితేటలలో మనవిద్దఱము కవలలవలెనున్నాము. లక్ష్మణశత్రుఘ్నులిద్దఱు సుమిత్రాపుత్త్రులు—కవలలు. కైకేయీపుత్త్రుఁడు భరతుఁడు.

నారా — అలాగా! ఆదినములలో మీగురువుగారి యొద్ద నేదియో చదువుచుంటివి కాదా?

శంక — ఇప్పటికి నక్కడనే సరిగ నదియే నేర్చుచున్నాను.

నారా — అంతవిసుఁగుదలతోఁ జెప్పెద వేమి? చదువువచ్చుచుంట లేదా?

శంక — ఉపనయనములగువెంటనే రాజపుత్త్రులను నల్వురను

మాగురువుగారికి విద్యాభ్యసనార్థము రాజుగారొప్పగించిరి. అప్పటికి నేనొక యర్ధపురుష్కారమునుండి జందెము మడతవైచి ముచ్చిలు వేయుచున్నాను. వారు నాక్రింది తరగతిలో నొకవారముండిరి. తరువాతి నొక మధ్యాహ్నము సహపాఠకులుగనుండిరి. ఇప్పుడు నాకు శిష్యులుగ నుండిరి. వారికి నాలుగు వేదములువచ్చినవి. ధనుర్వేదమువచ్చినది. ఉపనిషద్విద్యవచ్చినది. వేయేల? అఱువదినాలుగువిద్యలు వచ్చినవి.

నారా—నీకేమివచ్చినవి?

శంక—నెత్తికిఁ జేతులు—కంటికి నీళ్ళు—ఒడలికిఁ జేపదెబ్బపుఁ దట్టులు.

నారా—రాకపోయినప్పుడింతకాలము కష్టపడి చదువనేల?

శంక—వచ్చుచున్నదికావుననే చదువుచుంటిని.

నారా—వచ్చుచున్న దేమి?

శంక—కోటలో సంభావన—ఊరిలో దొడ్డిదక్షిణ.

నారా—"నీకుఁ జదువు రాదు—నీవుపో" యనిగురువుగారెప్పుడును నిన్ననలేదా?

శంక—అనేకపర్యాయములు.

నారా—అట్లయిన నాయన నిన్నేల వదలుకొనలేదు?

శంక—విస్తళ్లు కుట్టుటలోను మీపు గోకుటలోను విశేషవిద్వాంసుఁడ నగుటచే విడువలేకుండ నున్నారుకాఁబోలు. కాని యిప్పు డేమియు నుత్సవములు లేవుకదా! మీగురువుగారేలవచ్చిరి?

నారా—అదినాకెట్లు తెలియఁగలదు?

శంక—పోనీ—నీవిట్లు వీధివెంట నేలతిరుగుచున్నావో యది యైనను దెలియునా?

నారా — మాగురువుగారు రాజుగారినిఁజూడఁ గోటలోని కేగిరి, నాకేమియుఁ బనిలేక తిరుగుచున్నాను.

శంక — మాగురువుగారీదినమునఁ గోటలోనికి వెళ్ళరని నేననుకొందును.

నారా — ఏల ?

శంక — వారికి వీరికినష్టమచంద్రుఁడు, నైధనతారకాదా ?


నారా — ఐననేమి ?

శంక — ఏమియు లేదు. నడువుఁడు.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది విష్కంభము.





తృతీయాంకము.

ప్రదేశము—రాజసభ.

ప్రవేశము—దశరథుఁడు, విశ్వామిత్రుఁడు.

విశ్వా—అట్టులాడుట న్యాయమా?

దశ—కాకేమి? దయయున్నవారమున యెడల నింత కాలమునకు దయచేయుదురా?

గీ. కృపగలయెడకుఁ గాళ్ళు • క్రేళ్ళుదాఁటు
కన్నులుబ్బాటలూరుచు • గంతులిడును
ధరణికలరునాకర్షణ • ద్రిషిమకంటె
దయకుఁగల జెక్కువగుఁ గాదె • తాపసేంద్ర!

గీ. కాలమునుబట్టి యవకాశ • కలనఁబట్టి
యుతరంకర్షణ శక్తులౌ • నెగుడుదిగుడు
దయయె సర్వదా తదబాధి • తంబటంద్రు
దయయెనరులోని దైవత • త్వంబుగాదె!

విశ్వా—(నవ్వుచు) సమీచీనముగఁ బలికితివి. సంతోషించితిని. నీవుగూడ నాయెడల దయగలవాఁడవగుటచే నీవుచేసెందయా తత్త్వోపన్యాసార్థము నీకుఁగూడ వర్తింపవచ్చునేమో!

దశ—(నవ్వుచు) మహర్షిచంద్రమా! మీకు నాయెడలఁగలి

గినదిదయ—నాకు మీాయెడఁ గలయది భక్తి. అంను చేత—
(సందేహించును.)

విశ్వా—(నవ్వుచు) నీయుత్తరము నీకేసంతుష్టికరముగ లేనట్లు కనఁబడుచున్న దేమి ?

గీ. ఈఁత వాఁడైన నెరుడైన ♦ నీఁతగాడె ?
చూపుకింద్రైన మీాఁడైనఁ ♦ జూపుగాదె ?
కొండ నెక్కుటనైన ది ♦ గుటనునైనఁ
గమనకలనా ప్రసక్తి, యొ ♦ క్కటియెకాదె ?

గీ. శివునిబూజించు పూలకుఁ ♦ జెలువసిగను
ముడుచుపూలకు భేదంబు ♦ నుడువనగునె ?
ఘనులయందలి యనురాగ ♦ కలనభక్తి ;
యదియె యితరులపైఁ గల్గ ♦ నగునుదయఁగ.

గీ. క్రిందిమీాఁది పోకడలను ♦ జెందియుంట
బట్టి రాగము భేదత ♦ త్త్వంబుఁగనునె ?
యాపగానీరపూరవే ♦ గాధికతకు
దానిలో మాఱువడికి భే ♦ దంబు గలదె ?

దశ—(నవ్వుచు) మానినత్తమా ! అందువలన నేనే మిమ్ము దరిసించుటకు రావలసియుండెను, క్షమింపుఁడు.

విశ్వా—అట్లు కాదు.

గీ. కృతనమస్కృతియానప్తు ♦ డీకరంబు
దీనినైనను నిదిదీని ♦ నైనఁగలియ
వచ్చు ; వర్షోదయమున, ♦ నబ్దంబులందు
జాని నిదీనిన దిచేరఁ ♦ దగును మింట.

దశ—మహాత్మా! యథార్థముగ నేనే వచ్చి సెలవు గైకొన వలసియుండెను. కాని—ఒక్కయంశము తమతో మనవి చేసికొనక తప్పదు. నిజము మనవిచేసెదను.

గీ. శ్రీరఘూద్వహుండిటు వెలసినది మొదలు
కనులకఱవుదీర నతనిం గాంచుటందు
వీనులలరంగం బలుకులు వినుటయందు
మనములకలారం దోడం జెట్టి కొనుటయందుం
దనివిదీఱంగం దలమూరు కొనుటయందుం
గొరింజవ్వులు దేర ముద్దిడు కొనుటయందు
మురువుమురువుగం జెక్కిలి పుణుకుటందుం
దనువు హాయిగం గౌగిలిం గొనుటయందు
ఒక నిముసమాత్రనిని గాన కుండ నప్పుడు
రామ! రఘువీర! రాఘవా! రామచంద్ర!
యనుచు నోరారంగాం బిల్చు కొనుటయందు
నటునిటును నాతని వెదకు లాడుటందు
తెరపి లేదు, తీఱిక లేదు; విరతి లేదు;
అప్పుదల లేదు; తుద లేదు; హద్దు లేదు;
అలపు లేదు; సొలపు లేదు; నిలుపు లేదు.
చాలు చాలులే; దీనికి సరి సరియు లేదు
సర్వరాజ్యతంత్రంబులు చప్పంబడియెం:
గొంటకొంటయనుచు సుమంత్రుండు గొణంగుకొనియె
వహ్ని తంత్రంబులును జల్లంబడియె; వాని

విభుని యూరుపు కానంత ♦ వెచ్చఁబడినొ.
ఇన్నియేల? రాముని గాంచి ♦ యింతగాఁగఁ
బ్రేఁకులాడెడు నే నెట్లు ♦ రాము విడిచి
దివికిఁ బోదునో యనుచు సం ♦ దియము దోఁచు
నెవరు లేరు కావున నంటి ♦ నిట్లు మీకు.

కన్నురాముని మొగమును దాఁటలేకుంట చేఁ గాలుగు మట్టము దాఁటలేదయ్యెను. క్షమింపుఁడు.

విశ్వా—(అదరిపడి—వెంటనే నిమ్మళపడి) రాజా! మహాదృష్టవంతుఁడవు.

గీ. పూర్ణవిజ్ఞానమే తప ♦ మునకు ఫలము
విద్యకు ఫలంబు వినయంబు ♦ వితరణంబు
సిరికి ఫలము; తేజోరూప ♦ గురుగుణాఢ్య
సుతపరిష్వంగ సుఖమె సం ♦ సృతికి ఫలము.

దశ—అందఱు సామాన్యముగఁ బుత్త్రులఁ గాంతురు. ఈ రాముఁడు నా వయః కాలములోనే పుట్టియుండిన యెడల నాకింత వెఱ్ఱి యుండదేమో?

గీ. యువకుఁ డబలాబలిష్ఠస్త ♦ నోపధాన
మున శిరముఁ జేర్చి మోదాబ్ధి ♦ మునుకలిడును
జ్యేష్ఠపుత్రాంకవిన్యస్త ♦ శీర్షుఁ డగుచుఁ
బోవలయు వేగ నని చీకు ♦ ప్రొక్కుకొనును
లీలఁ గొలఁకుఁ జేకఱ్ఱ యు ♦ వాలికగును;
నడ్డి లేకుండినను వృద్ధుఁ ♦ డవనిఁ బడును.

యువకుచెవులకు గానమా • త్రోద్భవుండు ;
ముక్కుటూపిరియగువాఁడు • ముదుసలికిని.

విశ్వా—(తనలో) ఇతఁడు శ్రీరామచంద్రవినిక్షిప్తప్రాణుఁ డయియున్నాఁడు. ఎంతసేపు తదనురాగాభివర్ణనమే చేయుచున్నాఁడు. ఇతని మఱియొక మాటలదారిని బెట్టుటయే కష్టముగనున్నది. (ప్రకాశముగా) రాజేంద్రా! సుతు లందఱకు సుధాసన్నిభులే. అందులో నీకు వార్ధకమునఁ గలుగక కలుగక సంతతిగలుగుటచే నీ కట్లున్నది. అదియాశ్చర్యముకాదు. అదిగాక-శ్రీరామమూర్తి సంగపరిత్యాగులే. వాంఛించునంతటి కళ్యాణగుణ సమంజసుఁడగుటచేఁ గన్నవాఁడవగు నీకట్లుంట మిక్కిలి సహజమే! నీవు నాయాశ్రమమునకు రాకుండుటకు రామప్రేమయేకారణమని చెప్పితివి. నేనయినఁ దఱచుగవచ్చి నిన్నుఁజూడవలసినదే కాని—

గీ. ప్రభుఁడు తనయెడ దయగల • వాఁడటంచు
బడిబడిగ నాతనిని జేర • వలనుపడదు ;
ప్రక్కఁగూర్చుండు మన్నను • బ్రభునికెదుట
వాసియగుదూరమున నిల్వఁ • బడఁగవలయు
ఎదుటఁ బడనిచ్చెఁ జాలు ; నిం కేమియనుమ
సుకుదుడుకున నెల్ల వ • స్తులను ముక్కు
మూర్ఛి, విభుకర్ణముసమూతిఁ • జేర్చి, మిగుల
దడబడలుసేయు నసుల పో • కడమె తుదకు
ఉర్వివిభుచిత్త మొక్కలాం • గుండఁ ; దెప్పు
డనికి మనోవ్యథలు కోట • లైననుండు ;

నతనిమది చలించును రావి • యాకు రీతిఁ
సింహప్రీతినువ్వులల్లక్షే • దించుసతము.

అతిథియుగాకె ——

చిటుకు చిటుకున నెప్పుడు • చెవిని బడెడు
నిమిసముల దెబ్బ సెపదు గ • దేంత్రురయ్య
గంట కంసుల లెక్కించ్రేగ • కెక్క మొగ్గ ;
అత్తి నోరలెపమాపా పం • ధ్రాపయంత్రె.
అట్టివానికి నాస్నాప • నక్కనాంభ
ధనకృదార్తి కెన్యగాంధేక్ష • క్షేత్ర కౌర్త
ముఖముగాంచుటు నుడిలెక్క • మాద మొసఁగవు
పల్లెవాని కంబుధి హారోరు • ప్రమదమగునె ?

దశ——అందుచేత నాయొక్కఁ సఖులుగరాక మిమర్యాదను గాపాడుకొను మంటిరా ? ఉదరపోషణార్థమై యుక్త్యాధవుల నాశ్రయించు సామాన్యజనులయెడ మీరు సెలవిచ్చిన మాటలు లోకప్పాదూ చెల్లవచ్చునుగాని—— ఆఁ! ఇది యేమి ? ఇవియేటిమాటలు ? మీరూ మాకుఁ బ్రభువులుగారా ?

సీ. ఆరబ్ధ దీక్షులై • యాగముల్సేయ నా
సుర బాధ లేకుండఁ • జూచు సేవ
నిశ్చలసత్త్వులై • నిష్ఠులైయుండ జం
తుల బాధ లేకుండఁ • సలుపు సేవ
దాన వ్రతక్రియా • నూనులై యుండ స్వ
ల్పంబు హిత్తముఁ బోదు • పరమ సేవ

తీర్థయాత్రలద్వార ♦ దేశాలనుండి నా
శ్రమశాలికా రక్ష ♦ జరుపుచేయ
సేయనలయువాఁడను గాన? ♦ సేయుకొలది
శతమువరకుం బదునార్వురు ♦ సగరసుః ఫ
లాలినిచ్చుచుందురు గాదె? ♦ యందువలన
నేనె మీసేవకుండగాదె? ♦ యుద్ధచరిత!
ఏమి పిలుపు? సేవకునకిప్పుడేమియాజ్ఞ?

విశ్వా—రాజేంద్రా! నేనుజటికిమాటికొకనిశ్రమనిచ్చువాఁడనుగాను. ఎన్ని శ్రమములయినను నేనే సహించి [illegible] దునుగాని వానిసింగూర్చి యేమియుఁ [illegible] చువాఁడనుగాను. [illegible] బెదవిని గదపువాఁడనుగాను. నా [illegible] యుందువు.

దశ—అయ్యయ్యో! సామాన్యశ్రమములనయిన సహించి యూరకుండవలసిన యావశ్యకత [illegible] కలిగెను? తామిచ్చట [illegible] దయచేయవలయునా? [illegible] బహుబహుకాలా [illegible] మీకష్టనివారణమునకై [illegible] నాతనువుతో [illegible] అదిగాక—సాధు [illegible] నాపదమునుంచ నేను దెలిసి యయిన తెలియ [illegible] యుండుట నాకెంత య[illegible]కరము?

విశ్వా—ఇంక సహనశక్తికి మించి ప్రతీకారసమర్థతకు మించి [illegible] తపోవిధ్వంసకారియయి సతతహృదయశల్యప్రాయమై వేధించు [illegible]ద యేదియయిన సిద్ధించినప్పుడే [illegible] దప్పదుగదాయని

యీసంగతి పరిపాలకుని చెవిని వయివఁ బోయిన నాతఁడేమి చిన్న బుచ్చుకొనునోయని — చెప్పకొనుటకుమాకుఁ బ్రభునికంటెభూలోక గతి మరియెవ్వరు లేకుండుటఁబట్టి — "చెప్పుదునా ? మానుదునా ? ఆతనికిబ్బంది కలుగఁజేయుదునా ? నేనే యీబాధ పడుదునా ?" యని నాలోనేను త్రొక్కులాడులు పడుచుఁబూర్వపక్ష రాద్ధాంతము లొనర్చుకొనుచు ముందునకు వెనుకకూగులాడుచుఁ దుదకుఁ జెప్ప కుండినయెడల లోకులు నన్నే దూషింతు రేమోయని — సంశయించి విధిలేక —

దశ — మునిచంద్రమా ! నీకంతసందేహమేల? త్రొక్కులాట లేల ? ఎంతమాట ?

విశ్వా — రాజేంద్రా ! "దేహి" యనుటకంటె హైన్యమున్నదా ? అంతకంటెఁ గష్టమున్నదా ? అంతకంటె మహాపద యున్నదా ? అంతకంటె నోరురానిమాట మఱియొకటియున్నదా ? దేహి మానప్రాణముల నంతలో హరింపఁగల రెండక్షరములకూర్పు మఱి యేదయిననున్నదా ? దేహి యనుటకంటె దేహత్యాగము మంచిదికాదా ? నేనేమి యధముఁడనా ? నీచుఁడనా ? తపస్సామర్థ్యముచేనిప్పుడు బ్రహ్మర్షినయినను వెనుక రాజేంద్రుఁడను గానా ? రాష్ట్రపరిపాలనము నిరంకుశముగ నొనర్చినవాఁడనుగానా ? సకల రాజభోగముల ననుభవించినవాఁడనుగానా ? విశేషవితరణ విద్యా శీలుఁడనయి వెలసినవాఁడనుగానా ? నేను — అట్టినేను "తీసికో" యనిననోటితో "దేహి" యనఁగలనా ? "ఇదిగో" యనిన మొగముతో "నిమ్ము" నఁగలనా ? ఇచ్చినచేతితో పుచ్చుకొనఁగలనా ? సందేహమేల ? త్రొక్కులాటయేల ?" యని యంటు వేల ?

దశ — తాపసేంద్రా! "దేహి" యనుట యెందులకండీ? మీరు దేహియనువారు మీరు కారు; వారు నాయాశ్రితులు. మీరాజ్ఞాపించువారు; నేను మీయాజ్ఞను దలఁదాల్చి మాఱుమాటాడక నిర్వహించు సేవకుఁడను.

విశ్వా — నాయనా! శబ్దములు మృదువులైన నర్థములు మృదువులగునా? ఇంత దొడ్డసంభావనకుఁ బండితుని పారితోషికమునకుఁ బ్రధానుని బహూకృతికి శబ్దభేదమే కాని యంతకంటె నేమున్నది? పరమార్థమున నంతయు ముష్టియే కదా? తపస్సంపన్నుఁడను గాన నన్నుఁ గూర్చి "యాజ్ఞ" యని గొప్పమాటగ నంటివి. బాగుపడఁదలఁచిన ప్రభుఁడవు గావున నిన్నుఁ గూర్చి సేవకుఁడ ననుకొంటివి. అంతేకాని యథార్థముగ నీవు ప్రభుఁడవు — నేనర్థిని. దేహి యనుటకే తెగించి తెగించి వచ్చితిని. కాని, నోరు వచ్చుట లేదు. చేయి సాగుట లేదు. మనస్సు వంగుట లేదు.

దశ — (చేతులు జోడించుకొని తొందరతో) అయ్యయ్యో! అట్లనుచున్నారేమి? అట్లనుచున్నారేమి?

విశ్వా — అడుగుటకే వచ్చితిని. యాచించుటకే వచ్చితిని. కాని నీసంభాషణవైఖరిఁ జూడ నామనస్సు విముఖమగుచున్నది. అడుగుటకుఁ బెదవులు విడకున్నవి. పడనీ! కష్టములఁ బడనీ! ఎన్ని కష్టములనయినఁ బడనీ! తాటక యజ్ఞశాల దగ్ధము సేయనీ! మారీచుఁడు రక్తమాంస వర్షములు హోమకుండమునఁ గురియనీ! సుబాహుఁడు ద్బాహుఁడై నా మొగమున నిప్పులు కుప్పలు వ్రాయనీ! తలపెట్టిన యజ్ఞములు ధ్వంసములు కానీ! దీక్షలు మంటఁగలియనీ! ఏమి రానీ! ఏమి రాఁబోవనీ! దేహి యనినప్పి మ్మట లేదనియందువేమో? రాజేంద్రా! నేనుఁ బోయివచ్చెదను. (లేచుచున్నాఁడు)

దశ — (ఆతని కడ్డుదగిలి చేతులుపట్టుకొని) లేదనుటయే — లేదనుటయే — ఎప్పుడైన నట్లంటినా? సందేహింపవలదు. వలదు. వలదు. వెంటనే మీయభిమతమేదియో యాజ్ఞాపింపుఁడు.

విశ్వా — లేదనవచ్చును. తప్పేమియులేదు. నాసామ్మొ నీ యొద్దనేమిదాఁచఁ బెట్టితినా? రాజధర్మానుసారముగ నొకప్పుడు 'ఔఁ' ననవచ్చును. మఱియొకప్పుడు 'ఉహూఁహూఁ' యనవచ్చును. ఇట్టిది రాజవయిన నీమొకటి తెలుపనేర్పవలెనా? రాజనీతి రహస్యములను నేనుగూడ రవ్వంత నెఱింగినదే కాదా?

దశ — మీరుముందుకూర్చుండుఁడు. (విశ్వామిత్రునిగూర్చుండఁ బెట్టి) వినుఁడు —

గీ. స్వామి మాపూర్వుఁడిచ్చుడో హరి • శ్చంద్రుఁడఖిల
ధరణి ధారవోసినటు లీ • ధరణినంత
మీకొసంగుదుఁ గాక నా • మేని జీవ
ములను గోరిన నిచ్చెద • ముదముతోడ.

విశ్వా — (చిఱునవ్వుతో) "ముదముతోడ" ననికూడ ననుచున్నావా? అట్లుకూడఁ జరుపుకొనఁగలవా?

దశ — (నవ్వుచు) హరిశ్చంద్రుని సత్యహరిశ్చంద్రునిఁ జేసిన వారెవ్వరు? 'జరుపుకొనఁగలవా?' యని నన్నడిగెదరేల? జరిపించుకొనుభారము మీదే.

విశ్వా — (చిఱునవ్వుతో) అంతటనే యహంకృతిని వదలుచుంటివేల?

దశ — (చిఱునవ్వుతో) మీయాధిక్యము నభినుతించుచున్నాను.

విశ్వా—సరే! నీవు కూర్చుండుము.

దశ—(కూర్చుచుండి) సుబాహు మారీచులంత ప్రబలులై, దుర్మదాతిరేకులై మిమ్ము బాధించుచున్నారా!

విశ్వా—(సాఁగుడుగ) బాధించుచునే యున్నారు.

దశ—ఇంత కాలము సైఁచి యేల చేసితిరి ?

విశ్వా—వారిని మఱియొక మహావీరునిచేఁ జంపింపఁ దలఁచి యిన్నాళ్లు సహించియుండ వలసివచ్చినది.

దశ—(తొందరతో) ఆ మహావీరుఁ డెవ్వఁడు ?

విశ్వా—మఱెవ్వరున్నారు?—రాముఁడు.

దశ—(అసూయతో) జామదగ్న్యరాముఁడా ?

విశ్వా—ఆతనికో యిక్కడి కేలవచ్చును ? దాశరథిరాముఁడే.

దశ—(అదరిపడి) ఆఁ! ఆఁ! ఏమది ?

విశ్వా—మన రాముఁడే. సర్వజన నయనాభిరాముఁడయిన మన రాముఁడే. సుగుణసూనా రాముఁడయిన మన రాముఁడే.

దశ—(సందేహించుచు) ఊఁ! ఊఁ!

విశ్వా—మారీచ సుబాహు వధార్థమై—మదీయ సవనరక్షణార్థమై—మన రాముని నాతో నిపుడు పంపుము. ఇదియే నాకోరిక. ఇందుకొఱకే వచ్చితిని.

దశ—(గడగడలాడుచు) అలా—స—రే—కాని—

విశ్వా—ఇఁకఁగానియేల? ఆతనిఁ బంపుము.

దశ—(గద్గదికతో) అ అ అటులే —మీ—సె—ల వగు నెడలఁ దప్పునా ?

విశ్వా—నా సెలవు మాత్రమేనా ? నీ వాగ్దానము కూడ నట్టి దది కాదా ?

దశ — ఆలాగే — ఊఁ — అటులే — ఊఁ — మీయిష్ట మటులుండఁ దప్పునా? మాటవరుస కడుగుచుంటిని మహాత్మా!

విశ్వా — రాజేంద్రా! ఏల?

దశ — మన రాముఁడే — ఏది? మన చిన్నరాముఁడే - నూపయింత రాముఁడే — మాంసలమదమత్త మహాసురమారణ మొనర్చుట — ఆఁ! పసివాఁడు! ఏది? కుఱ్ఱవాఁడు — బాలుఁడు —

విశ్వా —

గీ. అంతనగముకంటె ♦ నింతహీరము మేలు
ఘనమనంటి పూవు ♦ కంటె జాజి;
బూరుగునకుఁ దులసి ♦ మొక్క పూజ్యంబౌను
చిన్న పెద్దచింతఁ ♦ జేయుదేల?

దశ — విలువలో, గౌరవములో, బూజ్యతలో, ఘనమే కావచ్చును. కాని, మొసుకొనుటకు దేహవృద్ధియేది? బూరుగొక్కటి విఱుచుకొనిపడినయెడల నెంత తులసివనము దగ్ధమైపోవును?

విశ్వా — రాజేంద్రా! అట్లనుదువేల?

గీ. పూజ్యతాపేక్షతాది సం ♦ స్ఫూర్తిగల్గు
చిన్నయెడనైన సత్వంబు ♦ జేరుఁ బ్రాయి
కలుగ, నలుసంత యంగార ♦ కణము దండ
కామహాకుజరాజము ♦ గ్రాల్పలేదె?

కన్నతండ్రి వగుటచే రాముని మహాత్త్వముఁగనక యిట్లనుచుంటివి. సందేహింపకుము.

దశ — క్షమింపుఁడు. కన్నతండ్రి నగుటచేతనే యాతనిశక్తియుక్తులు బాగుగ నెఱుఁగుదుననుకొనుచున్నాను. ఆశీర్వదింపవలసిన మీరు చిన్నబిడ్డను బట్టుకొని మహాత్తుమహాత్త నెదరేల?

తృతీయాంకము.

సీ. పొదుగు వాఁడే కాని ♦ పొదుగున కనువైన
యొడలింకఁ జేయని ♦ బుడుత వాఁడు;
ఘనముతో నిడుదతో ♦ కనుల వాఁడే కాని
బెదరింకఁ దీరని ♦ పిన్నవాఁడు
కళుకుతో గడుసుచే ♦ కిక్కిళుల వాఁడే కాని
పాలింకఁ జిలికేఁడు ♦ పాపవాఁడు
పొడవుతో వంకతో ♦ బొమలవాఁడే కాని
చిట్టించుటింక రాని ♦ చిన్నవాఁడు.

గీ. చిన్న నవ్వుల చెన్నుల ♦ వన్నెలాఁడె
కాని యట్టహాసము సేయ ♦ లేని చిఱుత
సొగసు నెఱి వెంట్రుకల నిగ ♦ న్నిగల వాఁడె
కాని పిల్లజుట్టునని ంకఁ ♦ గ్రాలువాఁడు.

గీ. వెరుక సాయిత్రి ముందు నై ♦ పునను భటుఁడు
నెనసి యుండని యెడ నడు ♦ గిడని వాఁడు
తల్లి యొకవంక నొకవంక ♦ దండ్రి చేతఁ
బొదువకుండిన యెడ నిద్ర ♦ పోని వాఁడు.

గీ. గోటి బిళ్ళ యే సూటిగ ♦ గొట్టఁ జాల
నట్టి యతఁడమ్ము లను జిమ్మ ♦ గొట్టుటెట్లు?
కుండబంతియే గుఱిపెట్టి ♦ కొట్టలేని
బొట్టెఁడ సురవీరుల తలల్ ♦ గొట్టుటెట్లు.

సీ. క్రుద్ధయై తాటక ♦ గుద్దెడు గుద్దులు
కూర్మిననమ్మ యొసంగు ♦ కుసుములగునె?

అలసుబాహుఁడు వేయు ♦ బలుచ పేలంబులా
మురిపించి నేఁ బెట్టు ♦ ముద్దులగునె ?
మారీచ ఘోరాగ్ని ♦ నారాచ వారంబు
మామయిచ్చిన రత్న ♦ దామమగునె ?
రణదేవత యొసంగు ♦ రక్తార్ద్రవసనంబు
తాతయిచ్చిన పట్టు ♦ తాపితగునె ?
బాలుఁడెక్కడ ? యంజన ♦ శైలకాల
కఠిన దంష్ట్రాకరాళ వి ♦ గ్రహ వినిర్భ
రాక్షయ బలాఢ్య రాక్షసా ♦ ధ్యక్షులేడ ?
పూల వ్రేటులఁ బగులునే ♦ పులులతలలు.

మహాత్మా ! అట్లు యోచించుచున్నా రేమి ?

విశ్వా—ఇఁక ముందేమి చేయవలయునోయని—

దశ—(గుండె కొట్టుకొని)

గీ. ఈతఁడెవఁడు ? దాసుఁడు మహా ♦ హీనదేవ
దానవానూనజన్య సం ♦ తానమునను
కసిరు, కఱకు, కంగుల కాఁగి ♦ గడినదీటు
గండ్రఁడిదె వచ్చుచున్నాఁడు ♦ గానఁ బదుఁడు.

(నమస్కరించును.)

గీ. తాటకామహామాయోద్ధ ♦ నాటికకును
భరతవాక్యముఁ జెప్పించి ♦ ప్రబలబాహు
బలసుబాహు మారీచాది ♦ ఖలులకెల్ల
దర్భశయ్యలనిచ్చి ప ♦ త్త్రముబిరాన.

(లేచును.)

విశ్వా—రాజేంద్రా! కూరుచుండుము.

గీ. వాదమున శిష్యుఁడే జయ • పత్రమొంద
గురుని ఘనత వేమఱుఁగులు • మెఱయకున్నె ?
శిష్యు నెడచేసి గురుఁడేఁట • సిద్ధపడిన
గురు ఘనతయేది ? శిష్యుని • గురుతయేది ?
అధిపులాత్మశక్తిని మంత్రు • లందునిల్పి
యవనిఁ బాలింతురనుట నీ • యనుభవంబె?
కాచగోళంబుగుండఁ బ్రి • కాశమొందు
దీపమునకుఁ దేజంబెంతొ • తెలియవొక్కొ!

దశ—(దైన్యమున) రామచంద్రుఁడు వయఃపరిపాక్వ పొం న్నఁడేయయిన మొదలమీరన్నమాటలు చెల్లఁదగినవే. అయ్యయ్యో! వట్టి కసుగాయవలన మీకేమి యుపయోగమండి? మహాత్మా నేను రావలదా? రావలదా?

గీ. పిన్నపామునైనఁ • బెద్దకఱ్ఱను గొట్ట
వలయునంచు జనుల • పలుకులుండఁ
బెద్దయహులఁ గొట్టఁ • జిన్నకఱ్ఱనుగోర
దేల ? గోలలీల • మేల మేలా!

విశ్వా—తేజమే ప్రధానమగు వస్తువులఁగూర్చి చిన్నపెద్ద చింతచేయవలసిన పని లేదని నేనిదివఱకే చెప్పితిని. ఆమాటను నీవు పాటింపక యిట్లు పలుకుచున్నావు. నేను గోలనో, కొంటెనో, కుమతినో. గురుఁడనో, రామునిఁ గోరితిని. ఇచ్చెదనంటివి. అంతేకాదా?

దశ—(ఉస్సురనుచు, సాగుడుగ) అంటిని. ఆ! అంటిని.

ఇదిగో! ఇటుచూడుఁడు మహాత్మా!

విశ్వా—ఏల ?

దశ—నేనే నాకొడుక నైనా— నాసుగుణాభిరాముఁడైన చిన్న రాముఁడనై యుద్భవించితినిగాదా? ఆతఁడే నేనైనప్పుడు నేనవచ్చిన నైన నాతఁడు వచ్చినట్లేకద!

విశ్వా—అటులే నాకును నాకొడుకునకు భేదము లేదుకావున నాకొడుకుతో నికొడుకును ముందెప్పుడైనఁ బంపవచ్చును. లెమ్ము. నీవుసుఖమున నుండుము. నేఁబోయెదను. (లేచును.)

దశ—మహానుభావా! కూర్చుండుఁడు. తొందరగా లేచి పోవుట న్యాయమా?

గీ. ఇమ్మనఁగనె 'ఉఁ' యిదేతీసి ♦ కొమ్మనుటకు
ఫలముకాదు; బంగరుకాదు ♦ ప్రభుతకాదు
ఆఱుపదివేల యేండ్లెడ్డి ♦ ప్రాణమునకు
ప్రాణమగునట్లు కాంచిన ♦ ప్రథమసుతుఁడు.

తొందరయేల ? ఆలోచించుకొననిండు. శాంతిపడనిండు. శాంతి పడనిండు. ప్రాణములు తుగాటఁ బఱచుకొననిండు. ఆత్మమిక్కిలికలఁత నొందినదిసుఁడీ! మీరు రాముని గోరుదురని స్వప్నముననయిన నెఱుఁగను జుఁడీ! అయిననేమి ? అంటిని, అన్నమాట సత్యముకాదనఁ గలనా ? ఆహా! మహాత్మా! మీయజ్ఞభంగమునకు, నాయసుభంగమునకుఁ దాటక యెక్కడదాపురించినదండీ! మహాత్మా! అట్లేమి యాలోచించుచున్నారు ?

విశ్వా—ఏమియు లేదు.

దశ—ఏమియు లేనేలేదా! "కావలసినది యసురఖండనము కదా? అది యీతనివలన యగునప్పు డీతని బాధించి రాముని నీసికొని పోవుటెందులకు? చిరకాలమునకుసంతతిఁగనినవాఁడు. అందుపైనలదు వలదని కన్నతండ్రి యపశకునముగ నాందోళనపడుచుఁ బాలుకులాడు చుండ నెటుపోయి నెటువచ్చునో? జయాపజయంబులు దైవాధీనములు. అందులో రాక్షసులు మహాప్రబలులు. రాముఁడు చిట్టి కసుగాయ. ఏమో! ఎందులకయిన మంచిది. దశరథునే తీసికొని పోద" మని మీ రాలోచించుచున్నా రేమో యని నేననుకొనుచుంటిని. మీ ముఖవైఖరిచూడ నాకట్లుతోఁచినది. మహానుభావా! ఈయాలోచనములలో నొక్కటి యయిన మీహృదయమున నెట్టి కొలఁదిగ మెఱసినట్లయినఁ దళుక్కని యడఁగిపోలేదా?

విశ్వా—లేదు. నీకట్లుతోఁచుట భ్రమయే.

గీ. కాతరుఁడు మదిఁగలపాము • గాంచు నెదుట;
విరహి యెదుటఁ జూచునులోన • వెలయు ప్రియను,
మెదడులోని స్వర్గముకవి • యెదుటఁగాంచు;
మనసుచూడు మన్నట్టు లే • కనులుగాంచు.

దశ—అటులయినఁ బోనిండు. కాని—ఒక్కచిన్నప్రశ్న మడిగెదను. క్షమియింతురా?

విశ్వా—అడుగుము.

దశ—సందర్భశూన్యములగు వాక్యములున్న క్షమింపుఁడు. మీరే దశరథుఁడనుకొనుఁడు. నేనే విశ్వామిత్రుఁడను. నేనే మీరాము నడిగితిని. ఎఱుగక యిచ్చెదనని మీరుపలికితిరి. ఇట్టిస్థితిలో మీరిట్లు మనసులో గుబ్బటలు పడుదురా లేదా?

దశ—కన్ను తెఱువని రాము నీమునియడిగినాడేమి? యడిగి నంతమాత్రమునఁ బ్రత్యక్షమృత్యు దేవతలగు రాక్షసులనోటఁబడవైవ వలసినదే! అంతే! రాక్షసశక్తి యెఱిఁగి, రాముని యశక్తి యెఱిఁగి చూచుచుఁజూచుచుఁ జేతులార రాముని గట్టికట్టి సర్వనాశకులపండ్ల క్రిందఁ బెట్టవలసినదే. కొంత వెనుకముందు నాలోచించుకొననక్క రలేదా? రామునే తీసుకొనిపోవలయునను నిరంతరదీక్ష యీ మునీ శ్వరుని కెందులకు? నేనుపోయి రాక్షససంహారమొనర్తును; లేదా రాక్షసులచేఁ జచ్చెదను. రాముఁ డందుచేఁ నిరపాయుఁడై యుండును గాదా? తనముందుగతికైన యజ్ఞమును గాపాడుకొనుట కీతఁడాత్ర పడుచుండగా, నాముందుగతికై నా రాముని గాపాడుకొనఁ జూడఁగూడ దా? ఇదితప్పా?" అను నిట్టియూహలు తండ్రియైన నీమనస్సునఁ గలుగునా లేదా? అట్లు గలుగుట సహజమగునా కాదా? సెలవీయఁగోరెదను.

విశ్వా—ఐహికలంపటతాశూన్యుఁడనగు నేను—చిరకాలము నకు సంతానలాభమొందుటచే నూతనసంసారసౌఖ్యమును సహస్ర గుణాధికముగా ననుభవించు నీమనస్థితి నెట్లూహించుకొని సానుభూతిచే నీస్థానమున నెట్లు నిలువఁగలను? నీమనస్థితి యిదియే. ఏసంసారియు దాని ననుకరింపలేనప్పుడు సన్యాసినయిన నేనట్లు సేయఁగలనా?

దశ—మీరు సేయలేకపోవుటయేమి? సామాన్యముగ నాటక పాత్రములు హరిశ్చంద్రాది పురుషులను జంద్రమత్యాది కాంతలను గూడ ననుకరించుటలేదా?

విశ్వా—అదెంతపాటి యనుకరణము! ఛాయ వస్తువగునా? చిత్రపటము మానిసియగునా?

దశ—కాకపోనిండు. ప్రధానవస్తువును జప్తి చేయుటకయినఁ జాలియున్నది కాదా? అందుచే మీరు రెండు నిముసములు నేనని భావించియట్టి సన్నివేశమున మీహృదయవిధ మెట్టులుండునో కాసంత సెలవిండు.

విశ్వా—ఈనాటకము నాకుఁ దప్పదా?

దశ—నాయెడల మీదయ తప్పనటులే.

విశ్వా—అటులైన వినుము. "ఈముని రాము నడిగినాఁడు. ఇచ్చెదనని బాసచేసితిని. నేను వచ్చెదనన్న వలదనుచున్నాఁడు. రాము నీకుండిన యెడలఁ బోయెదననుచున్నాఁడు. ఈముని మతిలేనివాఁడు కాఁడు. మహాధీమంతుఁడు. ప్రబలబలశాలి. అనేకాస్త్రశస్త్రకళాకౌశలకర్కశుఁడు. అందుపై దివ్యతపోరాశి. రాముఁడు కేవలము నిరుపయోగుఁడే యైయుండు నెడల నిట్టివివిధమహాశక్తిసంపన్నుఁడేల యావ్యర్థునిఁ గోరుకొని కార్యమును ధ్వంసమును జేసికొని బ్రదికియుండినంతకాలమేల నగుబాటొందుటకు సాహసించును. రామునియందుమహారాక్షసశిక్షణవిచక్షణతయుండి తీఱవలయును. తండ్రినగుటచే నాకాతనిమాహాత్మ్యము తెలియకపోవచ్చును. ఒకవేళమాటవరుస కాతనిలో మహత్తేమియు లేదనియే నిశ్చయింతును. అయిననేమి? విశ్వామిత్రుఁడు మహనీయ మాహాత్మ్యసంపన్నుఁడు కాఁడా? సృష్టికిఁ బ్రతిసృష్టి చేయఁజాలిన భూతలవిధాత కాఁడా? అట్టియాతఁడు మనరామున కెన్ని దివ్యాస్త్రములొసఁగునో? ఎన్ని యఖండశక్తులు ప్రసాదించునో? వానిచే రాముఁడు రాక్షసులను నవలీలగ గెల్చునేమో? ఎవఁడెఱుఁగును? ఇంక నేయేశుభములా మునివలనఁ గలుఁగునో? " యని దశరథశైలూషుఁడనైన నేననుకొందును.

దశ—(తనలో) ఇంతపని చేయుటకీతనికి సమర్థతగలదు. కాని

యిష్టమున్నదో లేదో యెవనికిఁ దెలియును? యాగార్థము హరిశ్చంద్రునియొద్ద ధనముఁ దీసికొని, దాని నాతనియొద్ద నేయుంచుట కొప్పించుకొని, మాయచే రాజ్యమును ధారపోయించుకొని దానికిసామర్థ్యుఁడవై భార్యాభర్తలనమ్మించిన మహానుభావుఁడు! లోహితాస్యుని జంపించిన యాతఁడు రామచంద్రు నేమి చేయునో! ధారాళతయున్నది; మాయయున్నది. కరుణయున్నది; క్రౌర్యమున్నది. రాజత్వమున్నది; బ్రహ్మత్వమున్నది. తామసమున్నది; సాత్త్వికమున్నది. నమ్మఁదగని వాఁడు; నమ్మఁదగినవాఁడు. ఎట్టులయిన రామునిఁదనతోఁ బంపుటకై యిన్నిసాహసలు కల్పించినాఁడేమో? ఎవఁడు చెప్పఁగలఁడు? వసిష్ఠ భగవానుని నూర్గురు పుత్త్రులను బూడిద సేసిన పుణ్యాత్ముఁడు! నాపైనాతని కేమియుఁ గోపము లేదనుకొందును. ఏమో! ఉండినను ఉండఁ గూడదా? వసిష్ఠమహర్షి యిచ్చటనుండునెడల నీతనికి నాతనికి మాటపై మాట కలుగునేమో యని యీతనికి రహస్య సమావేశ మొసఁగితిని. ఇప్పుడాతని నిటకు రమ్మనుటెట్లు? రానియెడల నాకీ సంధిని గర్తవ్యము పదేశించువా రెవ్వరు? ఇంత సేపు తనతో మాటలాడక నాలో నేనేదియో యాలోచించుకొనుచుంటినని కాఁబోలు నప్పుడే యాతఁడు దుమదుమలాడుచున్నాఁడు. ఏమి చేయుదును? (ప్రకాశముగ) మహానుభావా!

విశ్వా—ఏల?

దశ—మీమాటలు హేతుపటిమ చేఁ బింకములై యున్నవే కాని యర్భకానురాగ రసార్ద్రములుగ లేవు. మఱియొక మాట. రాముని మీ వెంట దీసికొనిపొండు; కాని, రామునితో నేనుగూడ వచ్చుట కనుగ్రహింపవలయును.

విశ్వా—(వికటముగ నవ్వుచు) రామునకు సాహాయ్యార్థముగనా?

ద్రౌ—అందులకు మీరుండ నేనట్లందునా ?

విశ్వా—మఱి యెందులకు ?

దశ—(తనలో) నేనుగూడవచ్చుట కీతఁడ ంగీకరింపకుంటయే యీతని మాయోద్దేశముఁ బ్రకటించుచున్నది. తనకుఁ గావలసిన రాముఁడుండినప్పుడు పైగ నేనుండినపుడు తనపుట్టియేమిమునిఁగెను ? నమ్రదగదు (ప్రకాశముగ) రాముసకు సాహాయ్యమునకై కాకుండు నెడల మఱి యెందులకనుచున్నారా?

గీ. అమ్మయెడఁజూపునిల్పిమా ♦ టాడుచుండ
నట్లుమాటాడి ననుఁ జూడు ♦ నయ్యయిట్టు
లనుచుగడ్డము గ్రహియించి ♦ యతనిమొగము
నాయెడకుఁద్రిప్పుకొను నెట్ట్రి ♦ నయ్య నేను.

ఒక్కటేమాట! రాముని విడిచి నేను బ్రదుకఁజాలను.

గీ. ముగురుభార్యలు కాపుర ♦ మునకువచ్చు
పిదపదివ్యమహానంద ♦ పదవిగొన్న
వత్సరములొందినాఁడత ♦ ర్వాతనంతె
కాని యేమి; యేమున్నదీ ♦ కంపతోడుగు
నందనుచు గొంత విసుగును ♦ జెందినాఁడ;
గొడుకులిఁకఁబుట్టరను చింత ♦ వొడముపిదప
బ్రదుకనఁగరోత; చావనఁ; ♦ బరముదము
గాఁగఁజూవు చావో యంచు ♦ వేఁగినాఁడ
రామచంద్రుఁడు తల్లిగ ♦ ర్భముసఁబడఁగఁ
దిరుగనరులలోఁ బడినాఁడ ♦ మఱలబ్రదుకు

కోలఁదిగాఁ దియ్యఁబడెనార్చు ♦ కొనుచుఁబోవు
వానలోఁ జిన్నిజలపడె ♦ నయ్యవినవె.
మనసుపుష్పింపరాముఁడు ♦ కనులఁబడఁగఁ
జాల మున్నీరుగాఁ బొంగి ♦ పామరత్వ
మలలయుద్రేకమున మీఁద ♦ సట్టైపడియె ;
నార్తిఁదిగబడె, మృతిమాట ♦ యడుగుఁబడిరా
శాత హేమంతమునను వ ♦ సంతమయ్యె
తరణి గ్రుంకు వేళను భర ♦ ద్వాజపక్షి
మేలుకొల్పుపాడెను దర్శ ♦ రేలఁ బొడమెఁ
బూర్ణచంద్రుఁడు నేనురా ♦ మునిఁగనంగ.

మహాత్మా!

సీ. బ్రదుకుకొఱకు నేను ♦ బ్రదుకుటలేదు నా
కొఱకు నేను బ్రదుకఁ ♦ గోరనయ్య
రామచంద్రుకొఱకె ♦ బ్రదికియుంటిని రాముఁ
గనని క్షణముగాల ♦ గతినిగాంతు.

మీయిష్టమువచ్చినట్లు సేయుఁడు

విశ్వా—నీమాటలు వింతగఁగనఁబడుచున్నవి. ఇంతకుముందు నీవేనా వెంటవచ్చి యాసుర శిక్షణ మొనర్చెద నంటివి. రాముని బాసిన నిముసముననే నిశ్చయముగ మరణించువాఁడవయిన రాముని విడచి నా వెంట నెట్లువచ్చెదనంటివి.

దశ—(తెల్లవోయి) మహర్షిచంద్రమా! అట్లు మొదట నంటిని. స్థూలముగ నంటిని. తరువాత కొంచె మాలోచించుకొని నమీఁద—ఆ! అందుమీఁదనే కాఁబోలు—అట్లు చేయుటకేనా

శక్తి లేదనితోఁచుటచే నాతో రాముని వెంటఁబెట్టుకొని వచ్చెదనంటిని గాంబోలు.—మనసు కుదుటపడలేదు. ఆ! అట్లుకాదనితోఁచుచున్నది. నేను మీవెంట వచ్చెదనన్న మీరు రాముని దీసికొనిపోవుట మాని వైచెదరేమోయని మొదటనటులన్న మాటసత్యము! రామునిమీరు విడువఁదలఁచుకొననియెడల నాకుఁదోఁచు రామునితో నన్నుఁగూడఁ దీసి కొనిపొమ్మని మిమ్ముఁబ్రార్థించియుండును.

విశ్వా—ఇంతటితో సరియా? మఱియొక కల్పన మున్నదా? ఇంకఁ గొంచెమాలోచించుచు మఱియొక చిత్రమయిన యల్లిక మనసునకుఁ బొడకట్టునేమో? రాజా! ఏమి? మొదట స్థూలముగ ననుటయా? అటుపైఁ దిరుగ నాలోచించి సూక్ష్మముగ ననుటయా? దానిపై మఱింత నాలోచించి సూక్ష్మతరముగ ననుటయా? సత్యమునకెట్టి స్థూల సూక్ష్మనిర్ణయ మొనర్చితివి? మొదటిమాట రెండవదానివలనఖండనమా? రెండవది మూడవదానివలన దిగదుడుపా? సెబాస్! సత్యాధారమైన సూర్యుఁడాదిపురుషుఁడగు వంశమున నుద్భవించిననీవు—ఒడలు ముక్కలుగఁగోసి యర్థికిచ్చిన మహానుభావుని కులములోఁబుట్టిన నీవు—నలుసంతయుసత్యమూఁడవెఱచి రాజ్యముఁ గోల్పోయి, భార్యాపుత్రులను విక్రయించుకొని! తన్ను మాలవాని కమ్ముకొని, మరణించిన పుత్రుని దహించుటకువచ్చిన యిల్లాలిఁజేతి మీఁదుగ ఖండించుటకు సిద్ధపడిన సర్వజగద్విఖ్యాతయశస్సంపన్నుఁడగు సత్యహరిశ్చంద్రుని శాఖకుపశాఖవైన నీవు—తన యిల్లాలినే యొకనికి దానమిచ్చినయనన్యసామాన్య వదాన్యాగ్రగణ్యుఁడయిన రఘుమహారాజుగద్దెపై నెక్కిన నీవు—మీకులమునకాధార మయిన సత్యమును—సర్వప్రపంచమునకాధారమయిన సత్యమును—దైవస్వరూపమయిన సత్యమును—ఆఁ!

దశ—మహానుభావా! క్షమియింపుఁడు. అట్టిసత్యమును బరి

గణింపకపోలేదు!

గీ. మూఁడు నెడకునసత్యము, రామ ♦ మూర్తి ప్రేమ
వెనుకలాగ నడుమ నొట్టు ♦ కొనుచునుంటి
విసము ముందునకును, గార్యం ♦ బెనయు నాదు
వెనుకలాగ స్రుక్కెడు హంస ♦ విధముగాఁగ.

విశ్వా— (ఈమాటలు వినిపించుకొనక) ఈనీతి నీ కెవరు చెప్పిరి? మీ గురువగు వసిష్ఠర్షి నిచ్చటకుఁ బిలిపింపుము. ఆయన యెదుటఁ జెప్పవలసిన నాలుగుమాటలఁ జెప్పెదను. సత్యము వదలుకొనుమని మీ గురువుగా రుపదేశింతురేమో చూచెదను.

దశ—(తనలో) అమ్మ! బ్రదికితిని. గురువుగారు కర్తవ్యము సెలవీయఁగలరు. (ప్రకాశముగ) ఎవరక్కడ?

(నేపథ్యమున) చిత్తము.

దశ—వసిష్ఠ భగవానునిటకుఁ దయచేయఁ బ్రార్థించితినని చెప్పుము.

విశ్వా—త్వరగ—

దశ—మీ యాగ్రహము వలదు. నేను సత్యమును వదలుకొను వాఁడనుగాను. అంటిని. రాముని చ్చెదనని యంటిని. అలాగే ఇచ్చెదనని బాస చేసిన తరువాత నీ కు వలదా? (తనలో) వసిష్ఠుఁడేమి యోచన తెచ్చునో?

(వసిష్ఠుఁడు ప్రవేశించును.)

(దశరథుఁడు విశ్వామిత్రుఁడు లేతురు.)

వసి—బ్రహ్మర్షి వత్సలమా! తపము బాగుగ వర్ధిల్లుచున్నది కదా

విశ్వా—మీదయవలన—

దశ—గురూత్తమా! నమస్కారము.

వసి—కళ్యాణమస్తు.

విశ్వా—రాజేంద్రా! గురువుగారితోఁ జెప్పుము.

దశ—నేనేల? మీరే సెలవిండు.

విశ్వా—మహర్షిచంద్రమా! నాకును మీశిష్యునకుఁ గ వివాదముకలిగినది. అదిమీమాధ్యస్థమునఁ దేలవలసియున్నది.

వసి—అదియేదియో సెలవిండు.

విశ్వా—మీ రేదియడిగిన నిచ్చెదనని యీభూపుఁడింతకుమునుపు నాకు బాసచేసియున్నాఁడు. మారీచసుబాహువధార్థమై నేను రాముని నాతోఁ బంపుమని కోరితిని. రాము నిచ్చుటకు సందేహపడుచున్నాఁడు. ఈయనకుతప్పదని నేను జెప్పుచున్నాను. మీయిష్టానుసారముగఁ దీరుమానింపుఁడు.

వసి—రాజేంద్రా! నీవు విశ్వామిత్రుని మాహాత్మ్యమెఱుఁగనిదికాదు. అద్వితీయతపఃప్రభావాఢ్యతగలవాఁడు. అతఁడుతలఁచుకొనినయెడల మారీచాదుల నొక్కతెప్పపాటులో భస్మము చేయఁగలఁడు. తపస్సు వ్యయమగునని యుపేక్షించియున్నాఁడు. ఈరాక్షసులఁ జంపినకీర్తి నిరాక్షసహరణముకొఱకే పుట్టినయీరామునకుఁ దక్కింపఁగ నీతఁడిట్టుకుపిచ్చేసినాఁడు. గంధగంధలేశమైన నేసందేహమును బొందక రాము నాతనితోఁ బంపుము.

గీ. అర్థి బ్రహ్మర్షి; దాత మహాప్రభుండు;
పనియసురమారణము; దత్త • వస్తువఖిల
జగదుదంచితానంద తే • జస్స్వరూప;
మింతకంటెఁ గావలసిన • దేమియిలను?

విశ్వా—ఇమ్మని చెప్పిన మాతఁడు గూడ మహాతపశ్శాలియేయని విూయానతికిఁ గానంత చేర్చితిని.

వసి—(నవ్వుచు) రాజేంద్రా! వింటివా? విశ్వామిత్రుఁడీ మాటలవలన నన్ను స్తుతిసేయుట లేదు. ఇమ్మని చెప్పకుండ నీయలేక పోయితివిగదా యని నిన్నెత్తి పొడుచుచున్నాఁడు. ఇప్పుడైన వేగిరపడుము. రాముని టకుఁ బిలిపింపుము.

దశ—ఎవరక్కడ?

(నేపథ్యమున) చిత్తము.

దశ—రామలక్ష్మణుల నిటకుఁ దీసికొనిరమ్ము.

(నేపథ్యమున) చిత్తము.

(రామలక్ష్మణులు ప్రవేశించి వసిష్ఠునకు నమస్కరింతురు.)

దశ—రామచంద్రా! (విశ్వామిత్రునిఁజూపి) తాతగారికి నమస్కరింపుము.

రాము—మహర్షిసత్తమా! నమస్కారము.

విశ్వా—వత్సా! కళ్యాణమస్తు.

దశ—లక్ష్మణా! నీవుఁగూడఁ దాతగారికి నమస్కరింపుము

లక్ష్మ—నేను నమస్కరింపను. ఈయన మా తాతగారు కారు.

దశ—అటులనుట తప్పు. నమస్కరింపుము.

లక్ష్మ—ఊఁహూఁ. మా తాతగారికింత పొడుగు గడ్డము లేదు. ఈ నను మ నేను జూడ లేదా?

దశ—ఆ తాతగారు మగధదేశ మహారాజుగారు. ఆయన విూ యమ్మకుఁ బితృతుల్యుఁడు. ఈ తాతగారు మరియొకరు. ఈయన నాకుఁ బితృతుల్యుఁడు.

లక్ష్మ—మహర్షి చంద్రమా! నమస్కారము.

విశ్వా—(నవ్వుచు) వత్సా! కల్యాణమస్తు!

దశ—గాధినందనా! లక్ష్మణ శత్రుఘ్నులిద్దఱు కవలలయిన రామునితో లక్ష్మణుఁడు జోడు. భరతునితో శత్రుఘ్నుఁడు లాగే. కావున లక్ష్మణునిగూడ వెంటఁబెట్టుకొని పోనేఁడుచున్నాను.

విశ్వా—అడిగినంత యిచ్చువాఁడే మహాదాతయగుచో నంతకంటె నధికముగ నిచ్చు నీకేమిపేరు తగునో!

దశ—పోనిమ్ము. నా పిల్లలకుఁ దమ యాశీర్వాదము తక్క వేఱొక్కటి లేదు. (రామ లక్ష్మణులతో) మీరీమహర్షితోఁ బోవలయును.

రామ—చిత్తము.

లక్ష్మ—నేను మాయన్నగారితోఁ బోవుదును.

దశ—మహాత్మా! బాలురు. తప్పులు గలిగిన దిద్దికొనుఁడు. (ఆలోచించి కన్నులొత్తుకొని) ఇప్పుడు వెత్తఱపడఁదగదు. నాయనలారా. నన్నొక్కసారి కౌఁగలించుకొనుఁడు.

(రామలక్ష్మణులు కౌఁగలించుకొందురు.)

గాధినందనా! తిరుగ శీఘ్రముగఁ బిల్లలతో దయచేయుదురు కాదా?

విశ్వా—సందేహమేమి? (లేచి) రాజేంద్రా! నేనుబోయెదను.

దశ—చిత్తము. నమస్కారము.

రామ—లక్ష్మ—గురూత్తమా! మాకు సెలవొసంగుఁడు నమస్కారము.

వసి—కల్యాణమస్తు!

దశ—సేవకా! ఈపిల్లల నొక్కసారి తల్లుల యెదుటఁ బెట్టి వెంటనే మహర్షి కప్ప జెప్పుము.

వసి—(లేచి) రాజేంద్రా! నేనుబోవుదును.

దశ — చిత్తము. నమస్కారము.

(వసిష్ఠుఁడు, విశ్వామిత్రుఁడు, రాముఁడు, లక్ష్మణుఁడు నిష్క్రమింతురు)

దశ — గీ. ఇమ్మనుటతోడనే రాము ♦ నిచ్చియుండు
సకల సత్యవంతుఁడవని ♦ యిలయశంబు
నెసఁగియుందు; రామునిఁ దుర ♦ కిచ్చినాఁడ;
మునివలన నాల్గుతిట్లులు ♦ దినినవాఁడ
కృపణునకు వ్యయము తుదకు ♦ నెక్కువగును,
మెప్పులేదు పైపెచ్చుగ ♦ దెప్పలగును.
పనియదనునఁ జేయక మూల్గు ♦ వానికిఁ బని
యెక్కువగుఁ; గష్టమును నష్ట ♦ మినుమడించు
విసరు నాల్కను వాగ్దాన ♦ వితతిఁ జేయు
పృథ్వీపతి యిచ్చి కీర్తి ద ♦ క్కించుకొనఁడు
ఒసఁగువఱకు శాసనుజేయ ♦ కుండు విభుఁడు
గడుసరియగు క్షితుఁడు కీర్తిఁ ♦ బడయువాఁడు
ఎద్ది యెవనికిఁ బ్రియమో ♦ యద్దివాని
నొసయు నను మాట నిజమైన ♦ నిచ్చునొకఁడు
కిమ్మనక సన్నసన్నగ ♦ నమ్మ వెట్టు
నాలుగైనపిమ్మట నిచ్చు ♦ నరుఁడొకండు;
గాధిసుత శాపభయముచే ♦ గానిసత్య
బద్ధతను నేను రామునిఁ ♦ బంపనను చు
ముందటికవుంబు నాటక ♦ మూలను వ్రాసి
యెదుటి దుష్టులచేతఁ ది ♦ ట్టింతు రేమొ
ఎల్లరకు గావలసినంత ♦ స్వేచ్ఛయుండ

నవనిధవునకుఁ గాసంత ♦ యైన లేదు.
పాదరక్షలతో సన్న ♦ పాటితాళ్ల
నడుగిడుచు గాలిలోపల ♦ నడువవలయు
ప్రాణమెంతదాకను బిగ ♦ బట్టికొనుచు
హృదయమెందాఁకఁ జెర, బిగి ♦ యించుకొనుచు
నాకసపు వింత నాట్యంబు ♦ నాడఁగలఁడు
ఘోత్రధవుఁడుగూడ మనుజుఁడు ♦ గాఁడె? యకట
అలయికనో, తాల్మిలేకయో ♦ యాత్రముననో,
భ్రమమునసో యాతఁడిసుమంత ♦ పట్టుతూలి
నిటు నటునునూఁగ "నిహిహిహి ♦ హీ" యటంచుఁ
గోటిజనములు చప్పటల్ ♦ గొట్టువారె.
అంతటను జేయు మంచుకొం♦డంతతప్పు
కరఁగి యావిరియైపోవు ♦ క్షణములోన;
భూపుఁడు ప్రమాదమునఁ జేయు ♦ ముత్తెమంత
నెఱసు శతశతాబ్దములైన ♦ నిల్చికాలు
రాముపైఁ బ్రేమచేఁ జాల ♦ ప్రాకులాడి
వాఁడనేకాని, సత్యంబు ♦ వీడలేదు
కనుబొమలుపండు తరువాతఁ ♦ గడుపుపండు
నాతఁడె గ్రహించు నాదేవు ♦ లోటమెంతో!

(నేపథ్యమున) మహాప్రభూ! భోజనవేళ యతిక్రమించినది.

దశ — ఇంక భోజనమా? కడుపు నిండుగనే యున్నదికాదా! కావేరీ!

గీ. ఏను భుజియింపుమనప్పుడు • మృదులముగను
గమ్రముగను బూర్వరాజుల • కథలనాకు
భరతుండు కొట్టె బల్కు నా • ప్రాణమిటకు
దిరుగవచ్చిన తరువాత • దినెద మజుల.

(నేపథ్యమున) అట్టులనుట న్యాయమా? కౌసల్యాదేవిగారు చాల ఖిన్నులైయున్నారు. మీరువచ్చి యామె నోదార్తురుగాక!


దశ—

గీ. జ్ఞానవాసిష్ఠము జదివి • జగముమిథ్య
యనితలంచు నాగతియె యిట్లు • లగుడు నెపుడు
పదములకు జేతులకు నడ్డు • పడెడుబిడ్డ
దగుపడని యీడు ప్రాణపు • టార్తియెంతో!

హా! రామచంద్రా! హా! లక్ష్మణా! హా! విశ్వామిత్రా!

(నిష్క్రమించును.)





శ్రీ

కల్యాణరాఘవము.

చతుర్థాంకము.

ప్రదేశము—అరణ్యము.

ప్రవేశము—రాముఁడు, లక్ష్మణుఁడు, విశ్వామిత్రుఁడు, నారాయణుఁడు.

విశ్వా—ఈదినమున మిగుల నడచితిరి. కొంచెమిట విశ్రమింతమా?

నారా—అదిగో! సాయంకాల మగుచున్నది.

గీ. పచ్చనగు చందనపుఁ జర్చ • ప్రకృతికాంత
గిరికుచములఁగ్రైసేసి గి • ల్గింతఁబెట్టి
చెక్కిళులఁ బోసి, కెమ్మోవి • నొక్కసవిత
వృద్ధునకుఁ బ్రేమ సతిపైన • హెచ్చుఁగాదె?

లక్ష్మ—తాతగారూ! మీశిష్యుఁడు నారాయణుఁడు తప్పాడు చున్నాఁడు. వృద్ధునకుఁ బ్రేమపుత్రులపై హెచ్చని చెప్పవలయును. నిజమగునా? కాదా?

వశ్యా — విత్తా! ఈసారి నీవు చెప్పినది నిజము. మఱియొకసారి యీతఁడు చెప్పినది నిజముకావచ్చును! ప్రకృతిసహస్రముఖి కాదా? నారాయణుఁడు నవనవసాహిత్యద్రాఘిమచే, నూత్నయావనోచిత శృంగార రసగరిమచేనటులు చెప్పినాఁడు. అదితప్పు. శిష్యునకు—

గీ. గురులతో శాస్త్రచర్చను • గోరఁదగును,
కలికి గండచందనచర్చఁ • దలఁపఁదగదు,
వేదములవల్లె పలుకులు • వినఁగఁదగును.
వెలఁది మట్టెలగిలుకులు • వినఁగఁదగదు
ఈశ్వరునిముక్కుచివరని • క్షింపఁదగును,
కన్నుకెలఁకుల నింతిని • గానఁదగదు
జగమసత్యంబలుకఁ • జనునుగాని
చాననడుమ సత్యంబనఁ • జనదు చనదు.

అదియుఁగాక,

స్నిగ్ధులైనను బశితుల • యెుద్దనెపుడు
పరుష శృంగార వాక్యముల్ • బలుకఁదగదు;
ఫలకమునఁ బైఁట చెఱఁగునఁ • దుడువఁదగదు;
రవికలోనొంటుకున్నఁ జే • ర్వంగదగదు.
మసినిఁ దాంబూలరిక్తతో • మార్పఁదగదు;
దుప్పితోలున జాజులు • గుప్పఁదగదు;
ఒంటెపోచను మృగమద • మూన్పఁదగదు;

నారాయణా! రాజబాలురయెదుట నీవట్టి శృంగారవాక్యములాడుట తప్పు.

రామ — మహానుభావా! ఆతనిక్షమియింతురుగాక!

లక్ష్మ — తాతగారూ! వసిష్ఠశిష్యులము గుమేము మాత్రము నకే చెసిపోవువారముగాము.

రాము — తమ్ముఁడా! అట్లు పలుకఁగూడదు. తప్పు.

విశ్వా — రామచంద్రా! తప్పుకాదు. లక్ష్మణుఁడట్లు పలుకఁ దగును. ఆతని నేను బాగుగ నెఱుఁగుదును;

గీ. గాత్రమునసంటి యెంత శృం ♦ గారమహిమ
వెలసినను, గన్నులును, గర్ణ ♦ ములును లేక
మునిమొదలెలేక స్థాణువై ♦ మనఁగఁదగిన
మహితవిజ్ఞానుఁడగును ల ♦ క్ష్మణుఁడు రాము!

ఆతని పైవాఁడవయిన నీసంగతి యింకినవర్ణ్యము కాదా!

రామ — మహాత్మా! మీదయకుఁ బాత్రులము.

నారా — (తనలో) శృగారవాక్యములచే శిష్యులు చెడుదురు కాని, స్తుతివాక్యములచేఁ జెడరు కాఁబోలు! ఎవని వెఱ్ఱి వానికి వేడుక.

విశ్వా — నారాయణా! ఘనతల్పముల బాలురకుఁ గల్పింపుము.

లక్ష్మ — గురువుగారియాజ్ఞ యనుల్లంఘనీయము; కాన నీవు నాకును గురువుగారికిని శయ్యలఁ గల్పింపుము. శ్రీరామమూర్తికి నేనే వైచెదను. (అట్లుచేయును.)

విశ్వా — (శయ్యపైఁగూర్చుండి) వత్సలారా!

సీ. గంధసింధుర బద్ధ ♦ బంధురస్యందనా
నందవిహారమే ♦ నడకలవ్వో

ద్రాక్షారసాయన ♦ గోక్షీరపానంబు
నిర్ఝర నిస్సర ♦ న్నీరమయ్యె
స్వర్ణమంచస్థ పే ♦ శలతూల తల్పముల్
వట్టినేలను గడ్డి ♦ బఱపులయ్యె
బహురుచ్య శాక సం ♦ భార సారాహార
భక్షణంబులు పర్ణ ♦ ఫలములయ్యె
మాతృమాన్యత్వమాంగళ్య ♦ మహితమంది
రస్థలావాస ముద్ధతా ♦ గణ్యమయ్యెఁ
బూలలోఁ బెట్టఁదగు పుణ్య ♦ మూర్తి యుగము
ముండ్లలోఁ బెట్టి బాధించె ♦ మునియితండు.

రామ—స్వామీ! మీరట్లానతీయఁదగునా? మీరుగటాక్షించిన బలాతిబల విద్యలవలన మాకు క్షుత్పిపాసాబాధలు లేవు. బడలికయు లేదు. అదిగాక—

సీ. అడవిశారికకును బెంపు ♦ డైనశారి
కములతాదులనున్న వ్య ♦ త్యాసమెంతొ
వనసమధివాస సౌఖ్య సం ♦ పదకుఁ బురని
వాససౌఖ్యమునకును వ్య ♦ త్యాసమంత
పురనివాసము చేమది ♦ ముడుచుకొనుచు
నిట్టెయిట్టె దేహమునందు ♦ నిమిడిపోవు
నాటవికవాసమున మది ♦ యట్టెయట్టె
పొంగి జగదాత్మతో నైక్య ♦ మును లభించు
కృత్రిమ సుఖాళిమనసు మె ♦ ప్పింప లేదు
పదయమక బంధముఖ్యకా ♦ వ్యంబువలెను;

పురసుఖములు మదికి బల • స్ఫూర్తిఁ జేయఁ
జాలవర్భకునికిఁ బోఁత • పాలలీల.

లక్ష్మ—రామభద్రునకేమియుఁ గష్టములు లేకపోవుటచే నా కేమియు లేవు.

గీ. ఇదియె దేశాటనమునకు • సదమల ప్ర
పంచ విజ్ఞానసార సం • పాదనమున
కడవిఁ దిరుగుటకును వేఁట • లాడుటకును
దనువు గడిదేఱ్చుకొనుటకుఁ • దగినవయసు
దీనివ్యర్థపోవనిచ్చు భూ • జాని సుతుఁడు
తనువు తవతవతో జగ • త్తునెమునకోనఁ
దగని మనసు గడగడతో • దర్శిమ లేని
పేగుగుఱగుఱతోఁ, ద్రేపు • జేపుచేపు
తోనగరులోన రాకాసి • తోలుబొమ్మ
లీల పోతుముత్తైదువై • పూలగాగ
రా గుడారములనడుమ • రాణితోడ
గచ్చకాయలరణమున • గంద్రఁడగును.

రామ—లక్ష్మణా! ఇఁక నట్టి మాటలాడక విశ్రమింపుము.

విశ్వా—నారాయణా! ఊరకుంటివేమి?

(అందఱు విశ్రమింతురు.)

నారా—వచ్చుచుంటిని. (కాళులొత్తును.)

లక్ష్మ—తాతగారూ! ఏమైనకథఁ జెప్పెదరా?

విశ్వా—ఆలాగే! అనఁగనఁగ—సుందోపసుందులని—
ఎవ్వరు "నూ" యన రేమి?

గీ. తలఁ గడుపు వాఁడు లేనట్టి ♦ తానమట్లు
వెనుకపాఁగు లేనట్టి యా ♦ ఘనయమట్లు
రణితపస్సాణరవశూన్య ♦ రణమువలెను
కథనడున దూరో నెదు వాఁడు ♦ గలుగకున్న.

లక్ష్మ—నే "నూ" కొట్టుదును.

విశ్వా—సుందోపసుందులని—

లక్ష్మ—ఊ—అన్నదమ్ములా ?

విశ్వా—అవును. నీకెట్లు తెలిసెను ?

లక్ష్మ—పేళ్ళనుబట్టి—నాకుమాత్రం శ్రీయుపరాముఁడను పేరేల పెట్టలేదో ?

రామ—తమ్ముఁడా ! కథ వినవేల ?

విశ్వా—వారి రాష్ట్రభూమి యిదియే.

లక్ష్మ—ఊఁ—

వి—వారిద్దఱు అన్యోన్యసహాయులై యనేకదుష్కృతము లొనర్చి దుర్జయులైరి.

లక్ష్మ—ఊఁ

విశ్వా—ఒకనాఁడొక యప్సరోనారీమణి వారి కంటఁబడెను.

లక్ష్మ—ఊఁ

విశ్వా—వారిద్దఱుకూడ దాని నపేక్షించిరి. అది తనకే కావలయు నని యొకఁడు తనకే కావలయునని యింకొకఁడు నన్యోన్యముగఁ గలహించి పోరాడి, గుద్దుకొని, కఱచుకొని, పొడుచుకొని యుద్ధమునఁ జచ్చిరి.

౨౦

శ్రీ

కల్యాణరాఘవము

ఐదంకముల నాటకము.

ఇది

శ్రీ చండచాణక్యము; నర్మదా పురుకుత్సీయము మొదలగు

నాటకముల వ్రాసిన,

పానుగంటి లక్ష్మీనరసింహారావుగారిచే

రచియింపఁబడి,

తెనాలి

శ్రీ సౌదామినీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి

ప్రకటింపఁబడియె.

1915.

 మొదటికూర్పు 1000 ప్రతులు.

—౮—౦.

రామ—ఆమె యెవ్వరు ?

విశ్వా—తాటక—ఆపొదచాటున 'ఊఁ ఊఁ' యనుచు నది గురుకవెట్టి నిద్రించుచున్నట్లున్నది.

నారా—అమ్మయ్యో ! తాటక యింత చేరువనేయున్నదా ? గురూత్తమా ! పాఱిపోవుదము.

రామ—నారాయణా ! నీకేమియు భయము లేదు.

విశ్వా—ఆమె యిచ్చటనుండుట యెఱిఁగియుండియే మిమ్మిట కుఁ దీసికొనివచ్చితిని. సంహరించుట కింత వేళ కాకుంటచే రామభద్రా ! నీతోఁ జెప్పియుండలేదు. ఇది నాయజ్ఞమునకుఁ జేసిన విఘాతము లిన్నిన్ని కావు. ఒక పావుగడియలో నీమెను వధింతువుగాక !

నారా—అది నామెడలో నొకసారి త్రొచుపామును జుట్టెను.

లక్ష్మ—నారాయణ శంకరుల కభేదమని తెల్పుటకు గాఁబో లును.

రామ—గురూత్తమా ! అబలను వధింపుమని యానతిచ్చుచున్నారేమి ?


నారా—అనేక గజ సహస్ర బలాన్వితయగునది యబల యెట్లగును ?

లక్ష్మ—నారాయణా ! స్త్రీపురుష విభాగముఁ బాగుగఁ జేయుచున్నావు. బలముండుటచేతనే యది పురుషుఁ డగునెడల బలము లేకుంటచే నీవు కాంతవగుదువా ?

రామ—లక్ష్మణా ! అట్లు తీవ్రముగ మాటాడవచ్చునా ? నారాయణా ! నీవేమియు ననుకొనవలదుసుమా !

విశ్వా—లక్ష్మణుఁడు నారాయణు నధిక్షేపించినను గొంత సత్యము నారాయణుఁడే వచించినాఁడు.

గీ. కుడి యెడమ భేదమున్నది ♦ పడఁతికిఁ బురు
షునకుఁ గఠినగాత్రుఁ డతఁడు ♦ సుమనసమాంగి
యద్ది; భరియింపఁ గల్గువాఁ ♦ డతఁడు; సేవ
నంది భరియింపఁ బడుచుండు ♦ నద్ది యీమె.
స్వల్ప కఠినాత్ముఁ డతఁడు; పే ♦ శల సుధాని
భోన్నతమనస్క యీనది; ♦ యన్నితనకు
వలయుననువాఁడతండు; కా ♦ వలయునంత
నందఱకుఁ బెట్టి మోదించు ♦ నట్టిదామె.
కత్తి కతఁడర్హుఁడగు; సూది ♦ గరిటెలకు స
మర్హ యగునీమె; రాజసే ♦ వార్హుఁడతఁడు;
అతిథికుల దేవతాదుల ♦ కర్చనలిపి
యిల్లు స్వర్గతుల్యముఁ జేయఁ ♦ జెల్లునామె.
సర్వదేశంబు సతని సం ♦ చారభూమి;
యిల్లె యీమె పాలన సీమ; ♦ యెల్లజనులు
సతనివారు; పిల్లలగుదు ♦ రామె ప్రజలు;
యశ మతనికోర్కి; పుణ్యమా ♦ నామెఫలము.
పిఱికితనమును బిడియంబు ♦ పురుషునకును
బనికిరా; వన్నె భూషలౌ ♦ వనిత కెపుడు;
దేవుచేతనుదరియింపఁ ♦ దివురునాతఁ;
సతనిచేతను దరియించు ♦ నయ్యియామె.



అస్థిగానుండ ముద్దియ ♦ సర్పమైన
యువిద పసిముక్కు మొదలంట ♦ నూడఁ గోలుత
గోటికొనలను గిల్లింతఁ ♦ గూర్పఁదగిన
పడఁతి మగవానిఁ బడఁగ్రుద్ది ♦ వధము సేయ
నిల్లువదలి దేశంబున ♦ నెగచిపడుచు
సత్యమును ధర్మమును మునీ ♦ శ్వరుల జడల
తోడఁ గోయించి యజ్ఞము ♦ ల్పాడుసేసి
కుతల మెల్లఁగూర్రతను గ ♦ గ్గోలుపఱుప.
కుసుమముల చెండుల ఫిరంగి ♦ గుండుగాఁగ
మరు లకోరి భైరవమహా ♦ మారిగాఁగ
చక్కనగు చుక్క బలుతోక ♦ చుక్కగాఁగ.
పున్నెముల తావు పాపము ♦ ప్రోవుఁగాఁగ.
స్త్రీత్వమింక నేమి? యాచింత ♦ సేయఁదగదుఁ;
జాతికిని శిక్షగాదు; దో ♦ షంబునకును
భువిని బాడు సేసెడు వారు ♦ పురుషులైన
నేమి? స్త్రీలైననేమి? శి ♦ క్షింపవలయు.

రామచంద్రా! లోకవిధ్వంసకారిణియగు నీరాక్షసినిజంపిలోకమును గాపాడుము.

రామ — (సందేహించుచు) క్షమింపవలెను. విరూపను జేసినఁ జాలదా?

విశ్వా — సందేహాచారితయగు తల్లినే పరశురాముఁడు వధించి యుండ నిస్సందేహ నిరంకుశ దౌష్ట్యభూయిష్టయగు రాక్షసమానిని బరిమార్చుట కేతొట్రుపాటేల? సందేహింపకుము. చేయవలసినది

ముక్కు చెవులుగావు. గొంతు. ఖండింపవలసినవి పదకరములుకావు. పాపములు. నీచేతిలో నిది తనుప్రబాసితరింపవలసియున్నది. అవయవ ఖండన మొనర్చి యకారణముగ నాయాసపెట్టుటకంటె నట్టెయొక్క కోలతో నసుహరణమొనర్చుట నన్నివిధముల శ్రేయముకాదా?

రామ—స్త్రీహంతకుఁడనని నన్నులోకము నిందింపదా?

విశ్వా—

గీ. ఆత్మను గ్రసించు పరిబంధమా ♦ యాంశుభాఁగి
నంత మొందించు శూరుఁడే ♦ యద్వితీయుఁ;
డతఁడెస్థిరుఁడు; లోకాతీతుఁ ♦ డతఁడెముక్తుఁ
డవనిలో జన్మమంత స్త్రీ ♦ హత్యకొఱకె.

రామ—(నవ్వుచు) మీసెలవగుటచేఁ జేయవలయునుకాని—

విశ్వా—నాసెలవును బట్టికాదు. నీజన్మమునుఁ బట్టియే చేయవలయును. దుష్టశిక్షణమునకు, శిష్టరక్షణమునకు జన్మమొందిన పురుషోత్తముఁడవు.

గీ. ప్రాకృతులు చేయఁదగులింగ ♦ వర్ణవిభజ
నంబునీకేల? రామచం ♦ ద్రా! మహాత్మ!
సర్వహేతువౌ మది నపుం ♦ సకముగాదె?
మట్టియొకటె పోతాఁడు బొ ♦ మ్మలకునైన.

రామ—ఇంతదూరము మీరు సెలవీయవలయునా? మీయిష్టానుసారమే దానిని వధింతును.

లక్ష్మ—తాతగారూ! తాటకను, జూడవలయును. నన్నట్టు పోనిచ్చెదరా?

విశ్వా—అందఱముఁ బోవుదము.

నారా—నన్నుఁగూడ రమ్మందురా?

లక్ష్మ—నీవునా వెనుక నుండుము. అది నిద్రించుచున్నది కాదా?

(అందఱు పరిక్రమింతురు. తెరయెత్తగ తాటక నిద్రించుచు పఁటపడియుండును.)

విశ్వా—అదిగో ! చూడు ! ఎంతభయంకరస్వరూపిణియో !

రాము—ఘోరాకారయేయగును.

విశ్వా—

గీ. పక్కగురు పెట్టినిద్రించు ♦ భార్యయైన
రేయినడుమచూడఁగ భయా ♦ కృతిగఁదోఁచు
సృష్టిశక్తిస్వరూపిణి ♦ స్త్రీయనంగ
నిద్ది యీవేళ నిట్లుండ ♦ నేమిచెప్ప !

రామ—గురూత్తమా !

గీ. ప్రాణమొకత్రుటిలోనఁ దాఁ ♦ బాయుననుచు
నెఱుఁగ కెంతహాయిగను ని ♦ ద్రించు నీమె ;
ప్రాణులెంత యజ్ఞులోకట్ట ! ♦ బ్రదుకనంగ
నింతె కద ! యిట్టి మెఱుమిట్టి ♦ యిరులుగాదె.

విశ్వా—ఇంకసందేహమా ?

లక్ష్మ—తాతగారూ ! చంపుటకు వేళయయినదేమోదాని లేపనా ?

నారా—లేపుట యెందులకు ? నిద్రపోవుచుండఁగనే చంపరాదా ? ఈనిద్రలో నాద్రఁగూడఁ గలియును.

విశ్వా—వత్సా ! లేపవచ్చును.

లక్ష్మ—తాటకా! తాటకా! అసురసంధ్యవేళ నిద్రింపఁ దగదు. తిరుగ నాసురజన్మము వచ్చునేమో! దూరప్రయాణము పోఁదలఁచియున్నావు. ఆలసింపకు! వేగలే! ఉఁహూ. లేవకున్నది. తాటకా! తాటకా! నామాటవినియొకత్రుటికాలము వేచియుండుము. చచ్చితిరుగశాశ్వతముగఁ బొందుకొందువుగాని లే. ఉఁహుఁ. లేవదు.

గీ. పూలబంతిత్రేటులు పెద్ద ♦ పులికి నేల?
గిలుకుగిలిగింత పెనుకాఱు ♦ గేదె కేల?
మంగళస్ఫుటారతులు బల్సి ♦ వంగి కేల?
మేలుకొల్పుల భూపాల ♦ మేల కిటికి?
మునుపు సుందుఁడు ముద్దాఁడు ♦ మూఁతిమీఁద.
మునివరేణ్యులఁ దిట్టిన ♦ మూతిమీఁద
పాఱపోఁగ గుట్టు పెట్టెదు ♦ మూతిమీఁదఁ
తాటకా! యిదె రామ సో ♦ దరుని తన్ను.

(తన్నును.)

తాట—(కన్నులుమూసికొని లేచి) హా! హా! నాథా! చిరకాలమగుటచేతనా? యింత గట్టిగా ముద్దు పెట్టుకొంటివి?

లక్ష్మ—నీనాలుకఁగోయ! చిరకాలపు ముద్దుగాదు. శీఘ్రకాలపుమృతి. లే!

తాట—(కన్నులుమూసికొనిన) నాథా! నిన్నెంత కాలమునకుఁ జూచితిని?

లక్ష్మ—నాథుని స్వప్నమునఁ జూచుటలో విశేషమేమున్నది? ఆతని శాశ్వతముగఁ జూచుటకే యీపుణ్యాత్ముఁడువచ్చియున్నాఁడు.

కన్నులు తెఱువుఁడు. (వింటితోఁ గంటిపైఁ బొడుచును.)

తాట—(కన్నులు తెఱచి)ఎవఁడు రా! కంటిలోఁ బొడిచినాఁడు.

లక్ష్మ—నేను,

తాట—(ఆవులించుచు లేచి) నీవెవఁడవు ?

లక్ష్మ—ఈతనిసోదరుఁడను.

తాట—(రామునివయిపు తిరిగి) నీ వెవఁడవు ?

రామ—ఈమహానుభావునివలన మహాస్త్రవిద్య నేర్చిన శిష్యుఁడను.

విశ్వా—తాటకా! నేనీ నారాయణుని గురుఁడను. నీకుఁ గృతపరిచయుఁడను.

నార—అమ్మయ్యో! నాపేరు చెప్పితి రేల? నేనిట నుండజాలను.

(పారిపోవును.)

తాట—ఓ మునిముచ్చా! ఋషిపక్షీ! నీవా? మార్గాంతరమున గాఁగలేక, యీనడుమ బుంజాలు తెగింపుకొని కాలికొలఁది పారిపోయితివని వినియుంటిమే! తిరుగ గుడ్లగూబ మొగమున సందెజామున మాసన్నిధికి సిద్ధపడితివా? అట్లు చూచెదవేమి? గుడ్లు పీఁకెదను చూడు! (మీఁదికిఁ బోవును.)

రామ—(ఆమె కడ్డముగఁబోయి) గురూత్తమా! లక్ష్మణా! మీరావృక్షముక్రింద విశ్రమింపుఁడు.

విశ్వా—(దూరముగఁబోయి) (అపవారించి) ఒకపావుగడియలోఁ జంపకుము. ఇంక వేళ కాలేదు.

రామ—తాటకా! మహాత్ములదూషించుట తప్పుకాదా?

తాట—నీవేల యడ్డువచ్చెదవు? ఓసరిల్లు! ఊఁ—పో—పో!

మీఁదఁ బహునెడల నలిగిచచ్చెదవు. జేనెఁడు లేవు. కొండెబద్దచేత సింగారించి కొండెపిగతో సిద్ధపడితివి. ఈవిభూతిపుండ్రములతో నాపామువలి మీఁది యీఁగలను గొట్టఁదలఁచితివా? తలలోనిపేలనుపట్టఁబూనఁ దలఁచితివా?

రామ—ఛీ! ఛీ! నీప్రాణముల నేహరింపవచ్చితిని.

తాట—అబ్బ! అబ్బ! ప్రాణములనుహరింతువటే! నాపాలు ద్రాఁగి యరగించుకొనఁగలవా? వామనా! దబ్బత్తుగా! గోరు పుల్లకుఁదాడిచెట్టుతో గుటగుటలా? దోమకుఁ దోసెలుపై దండ యాత్రయా? ఈముసలిముని ముండకొడుకు నిన్నిక్కడకుఁ దెచ్చి నాఁడా? ఓసీ! నీతో నింకొక కొంటెకాయగాఁడున్నాఁడా? గొల్ల భామలతోడను, ఇల్లిల్లులతోడను నాడుకొనవలసిన కుఱ్ఱలు పెద్దపులి కోరలనడుమ వ్రేళ్ళు పెట్టవచ్చితిరా? నీతాతలు చిలుకలకొక్కు లెక్క లాగువారు సింహపుజూలున వ్రేలాడఁదలఁచితిరా? నీకు మతిలేకున్న నిన్నుదెచ్చిన మానవ్యాసికి మతిలేదా? నిన్నుఁబంపిన యామానంసారికి మతిలేదా?

రామ—వారికి మతిలేక పోలేదు. నీకుమతిలేక—బ్రతుకగతి లేక—యిట్టికాఱులఱచుచున్నావు. నీమరణకాల మాసన్నమయినది. ఇఁక దాదాపుగ నాలుగునిముసములకంటె నెక్కువజీవింపవు. ఈ యత్యంతస్వల్పకాలమును వృథపోనీయక పూర్వ మహాఘోరపాప కృత్యములకై నిశ్చలపశ్చాత్తాపమంది పరమేశ్వర లగ్ననేత్రచిత్తవై ప్రాణములు విడుచుట నీకు శ్రేయస్కరము.

విశ్వా—(తనలో) జరుగునదంతే.

లక్ష్మ—(తనలో) వేగోలమునకు వేదాంతోపదేశ మేల?

తాట—ఆఁ! ఆఁ! చిట్టెలుకకు సింహగర్జనమా? ఊర

కుండుకొలఁది నోరెక్కువగుచున్నది. ఎట్లు ? ఎట్లు? మేము చేసినవి ఘోరపాపకృత్యములా ? హోమకుండముల రక్తవర్షములుకురిపించుట పాపమా ? యజ్ఞశాలలకు నిప్పంటించుట పాపమా? మునికాంతలను దలకిరిందుగఁ జెట్లకు వ్రేలాడఁగట్టుట పాపమా ? వారి పిల్లలను యజ్ఞశాలాజ్య పాత్రముల దోరగ వేయించి కమ్మగఁ గరకరలాడు చుండఁ దినుట పాపమా ? ఎవరికిఁ బాపము ! దానివలన బాధనొందు వారి కదిపాపము—మాకేమి ? సంతోషమిచ్చునదిపుణ్యము—బాధ నిచ్చునది పాపము—ఇదియే మాపుణ్యపాపవివక్ష. కాని, ప్రపంచ జ్ఞానశూన్యుఁడై—దయాదాక్షిణ్యశూన్యుఁడై—నిరుపయోగమై దిక్క కరమ్మగతుఁడైన యీమునివెంటవచ్చి నీతనువున పవిత్రముగఁజేసికొని ప్రబలపాపము గట్టుకొనుటేల? చిన్నవాఁడవు—ఇంకఁ గొన్ని యేండ్లు దాఁటినపిమ్మటఁ బొట్టపోసికొనఁ గలవాఁడవగుదువు. నామనుమ రాలిని—నీకొంజెసిగకుపైనింక నొక పిడికెడుమాత్రము పొడవు గల ముద్దులాశిని గట్టుకొనరాదా ? దాని వెంటఁబెట్టుకొని ముక్కు కొనవలకుఁదారివియాకూర రాత్రులందు శ్మశానములఁజేరి క్షోణీ కుక్షివినిక్షిప్త శవములనుదిని, పుర్రెల బంతులాడు కొనుచుఁ బ్రేవు మాలలుధరించి దిగంబరులై తాండవించుచుఁ గ్రీడించి సుఖమొంద రాదా ? గర్భవతులగు మునికాంతలనుబట్టి—

రాము—ఇఁక నోరుమూసికొనుము. ఇదిగో! నిన్నుఁ జంపె దను. కాచికొనుము.

తాట—చంపుదును, చంపుదునని యింత తెగసాగెదవేమి ? హే ! హేం ! హేం ! ఏదీ ! చంపు ! చంపుటయీబద్దతోడనేనా ? ఈ బద్దనాతలనొట్టుకొనుటకుఁ గాదుకాని, పండ్లుకుట్టుటకు బనికివచ్చును. ఇటు తెమ్ము. (లాగుకొనఁబోయి విల్లుపట్టుకొ నును.)

రాము—సరే ! లాగుకో !

పీఠిక.

శ్రీకల్యాణరాఘవమను నీనాటకమును 1910 సంవత్సరములో నే నానెగొందిసంస్థానమున నున్నప్పుడే యారంభించితిని. కాని మొదటి యంకముమాత్రమే యప్పుడు వ్రాసితిని. 1915 సంవత్సరములోన జనవరి నెలలో శ్రీఉయ్యూరుసంస్థానప్రభువులగు శ్రీరాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరుగారి ప్రోత్సాహమున మిగిలిన యంకములవ్రాసి పూర్తిచేసితిని. ఇదివఱకుఁ బట్టభంగ, వనవాసవిజయరాఘవముల వ్రాసి యుంటిని కాన దీనితో శ్రీమద్రామాయణమునందలి షట్కాండముల లోనికథను రూపకరూపముగ నొనరించినవాఁడ నైతిని. ఉత్తరరాఘవమును వ్రాయఁదలఁచుకొనలేదు.

నన్నుఁ బోషించుప్రభువులగు శ్రీరాజా వేంకటకుమార మహీపతి సూర్యరావుబహద్దరు వారీగ్రంథమును దమసొమ్ముచే నచ్చుయించిరి. ఆంధ్రభాషాభిమానులు, ననేకకవిపండిత పరిపోషకులు నత్యంతవితరణశీలురు, శ్రీపీఠికాపురసంస్థాన ప్రభువులునగువీరికి, వీరి కుటుంబమునకు, శ్రీపరమేశ్వరుఁడు దీర్ఘాయురారోగ్యసకలసంపత్సౌఖ్య సమృద్ధులనిచ్చి రక్షించుగాక.

శ్రీరామకృష్ణపరమహంసచరిత్రశ్రీగౌరాంగచరిత్రాద్యుత్తమ గ్రంథరచయితలును, నాకుఁజిరకాలమిత్రులునగు బ్రహ్మశ్రీ కూచి నరసింహముగారు దీనికి నాందీప్రస్తావనలను వ్రాసియిచ్చిరి. వారికనేక వందనము లాచరింతును.

12—3—15
పిఠాపురము.

పానుగంటి లక్ష్మీనరసింహారావు.

లక్ష్మ—(తనలో) ఆహాహా! అదేమి? దేహబలమా? యోగబలమా? అస్త్రబలమా? ఏమియు బోధపడకున్నది.

గీ. మంత్రిగానివెంట ♦ మహీధరమున్ను పి
శాచగురుని వెంట ♦ శాకినివలె
నసుర దమును వెంట ♦ నాసురి చచ్చిన
నైటులు రమ్మన్న ♦ నటులువచ్చు,

రామ—ఇటు. ఇటు.

తాట—"ఇటు. ఇటు" అని సుస్థిమొండకువలె దారిచూపింతువా? చేతులు స్వాధీనములేకున్నఁ గాళ్ళతో నెగిరితన్ని నిన్నుఁ బాతాళమునకుఁ బంపనైనలేనా? (ఎగురును) ఊఁ! ఊఁ! ఎగురుటకేగాని తన్నుటకుఁగాళ్ళు లేవకున్న వేమి? ఆకస్మికముగ నేదయిన వాతరోగమువచ్చినదా? రోగము వచ్చినయెడలమాత్రమిూ నరమృగము నమ్మకుండుటుఁగ లేకుండునా? ఆఁ! ఆఁ! (నోరు తెఱచి) అల్లనేరేడుపండునువలె మింగెదను. గుటుక్కున మింగెదను. ఆ! ఆ! నీతలయంత దూరముగఁ బెట్టుకొనెదవేమి?

లక్ష్మ—(తనలో) చండాలినీ! కోయుకుమని తల కోఱల సందునఁ బెట్టుమంటివా?

రామ—నేను దల వెనుకకుఁ దీసికొనుటకాదు. నీతల ముందునకు సాగుటలేదు.

తాట—తలకూడవంగదా? ఊఁ! ఊఁ! హా! హా! హా! (నోరు తెఱచును.) కొంచెము వంగుచునే యున్నదికాని నీతల. తీసికొనిపోయి యూమూల పెట్టుకొన్న నేనెట్లు కొఱుకఁగలను?

రామ—వెఱ్ఱియాసలు పెట్టుకొనకుము. నాతల నీపండ్లసమా

మనునే బెట్టినను నీవు కొలుకఁజాలవు. కాని నిన్నట్టి [illegible] స్పృశింపనొల్లను కూడదరముష్ఠ ఇటు. ఇటు.

తాట—నన్నా ముసలియొద్ద కేలతీసికొని పోయెదవు?

రామ—ఆతఁడే నీకుత్తమగతిప్రదాత. ఆమహాను[illegible] దలవంది నమస్కృతినిఁ దెల్పుము. ఊఁ!

తాట—నాకీ బలాత్కార ప్రణామమేల?

రామ—ఆమహానుభావుఁడు నిన్ను క్షమించునెడల [illegible] పాపశాంతి కాఁగలదు.

తాట—నన్నుఁ జంపఁదలఁచిన వాఁడవేని కత్తి [illegible] జంపక యెందులకు నన్నిట్లు బాధింతువు?

రామ—తాటకా! చంపి పగఁ దీర్చుకొనుటకో నాకిచట [illegible] నెడల నీకును నాకు నేమైన భేదమున్నదా?

గీ. కొట్టినయతండు పగదీర్చు ◆ కొనినవాఁడె
డిద్దఱును రాజశిక్షార్హు ◆ లేయగుదురు
పరనరునిపై స్వతంత్రతఁ ◆ బరయుకితన
పుడమిపతి శాసనముతానె ◆ నడపుకతన.
పాపములనొప్పుకొని యీప్ర ◆ పంచమందు
నర్హశిక్షనుగనునరుఁ ◆ డచటమరల
శిక్షనొందఁడు గానని ◆ శిక్షఁజేయఁ
బ్రభువునానతి ముని వెంట ◆ వచ్చినాఁడ.

కావున దోషములను మన్నింపుమని యామహాత్మునిఁ వేఁడుకొనుము.

విశ్వా—(తనలో) సెబాస్! రామభద్రా!

లక్ష్మ—(విశ్వామిత్రునితో, నవ్వాపించి) మాయెన్నటా [illegible]

మహానుభావులో ! ఎంతకరుణామయులో !

తాట—మహాత్మా ! గాధినందనా ! ఒక్కనోరుతప్ప నేదియు స్వాధీనము లేదు. కాన, వాక్కులతోడ నే నమస్కరించుచున్నాను క్షమింపుఁడు.

విశ్వా—నీవింక ధన్యాత్మురాలవయితివి.

రాము—తాటకా ! నీవిట మృతినొందుటఁజూడఁ బూజ్యులగు మునీశ్వరులకు వెగటుగనుండునుగాననట సరయూ రఘురీ తీరమున సుస్నాతవై పరలోకమునకుఁ బోవుదువుగాని రమ్ము.

(రాముఁడు తాటకయు నిష్క్రమింతురు.)

లక్ష్మ—తాతగారూ ! మాయన్నగారి చర్య విచిత్రముగ నున్నదండీ ! ఇంతవారని నేనిదివఱకెఱిఁగియుండను. పనివచ్చినప్పుడే కాని మనుజుని గుణము లగుపడునా ?

(నేపథ్యమున రాముఁడు)

గీ. ఖలసుబాహు మారీచ రా • క్షసులమాత
యైనతాటక గాధిసు • తాబ్జభవుని
యాన పరలోకయానయా • కానెనింక
ఋషులు నిర్విఘ్నయాగు ల • య్యెదరుగాక !

విశ్వా—తథాస్తు ! (తనలో) ఇప్పుడుకూడ "మానియాన" ననియే యాతఁడు పలుకుచున్నాఁడు. కాంతనుజంపుట తన యిష్టముచేఁ గాదని వెల్లడించుచున్నాఁడు.

లక్ష్మ—ముందుమన్నపత్తిని జేయూఁపుచే నార్పినట్లు కానంత శబ్దమైనఁ గాకుండ నెట్లుగానధించినాఁడో !

(నేపథ్యమున) హాహాహా! ఎవఁడురా ! అక్కడ? మాఅమ్మను

వధించినకఠినాత్ముఁడు. పట్టుకో! కొట్టు! పొడు! చంపు! తమ్ముఁడా! నీవిటురా! నేనటువత్తును. ఆఁగు! పోకు!

లక్ష్మ—ఆహా! యుద్ధము రక్కసులు మాయన్నయ్యమీఁదఁ గదలుచోఁ బడుచున్నారు. నేను సహాయుఁడనై పోవుదును. (లేచును.)

విశ్వా—వత్సా! కూరుచుండుము. రాక్షసలోక మారకునకు నీసాహాయ్యమేమి? నాప్రోత్సాహమేమి?

లక్ష్మ—అదేమి? ఆరాక్షసుఁడట్టె గాలిలోఁ గొట్టుకొని పోవుచున్నాఁడేమి?

విశ్వా—రామచంద్రుని వాయవ్యాస్త్ర వేగమున నాతఁడట్లు కొట్టుకొనిపోవుచున్నాఁడు.

రామ—(ప్రవేశించి) సుబాహుఁడా! శైవ ధ్యాన మొనర్చు కొనుచుఁజావుము.

విశ్వా—సెబాస్! సుబాహుఁడు కూలినాఁడు.

లక్ష్మ—అన్నయ్యా! రమ్ము. (కౌఁగలించుకొనుచున్నాఁడు.)

రామ—గురూత్తమా! నమస్కారము. మీశిష్యుఁడేఁడీ?

నార—(ప్రవేశించి) ఇచ్చటనేయున్నాను, నాకు భయము చేతఁబోలేదు. రాక్షసులు దగ్గఱకు వచ్చినయెడల మైల పడుదుమని కొంచెము దూరముగఁబోయితిని.

విశ్వా—నాయజ్ఞమున కింకేమియు భంగము జరుగనేరదు. నేను గృతార్థుఁడనైతిని.

రాము—కాని, మారీచుఁడు చావలేదు. ఆతఁడుముందునాపైఁ బగతీర్చుకొనుట నిస్సందేహము,

గీ. కష్టనిష్ఠుర భావిరం ♦ ఘపమునకును
మిగిలె నతఁడు నాటక బీజ ♦ మగుటకొఱకు;

నప్పుడాకలాపపుగంతు ♦ లాడవచ్చు
నిప్పుడు ముందంకమేదో వి ♦ న్పింపవలయు.

విశ్వా—ఇఁక ముందుచేయవలసినదేదనఁగ, నాయాశ్రమము నకుఁబోయి యచ్చట యజ్ఞమాచరించుకొని వెంటనే జనకభూపతి దేశమున కేగవలయును.


లక్ష్మ—మేము మహారాజకుమారులముగదా! ఆరాజు దేశమునకు మేమేల ?

రామ—తమ్ముఁడా! మహారాజపుత్త్రులమైనను మునివరుని దాసులముకదా! వారిసందేశమునకు హేతుకారణపృచ్ఛయేల ?

విశ్వా—ఈస్థలమంతయు రాక్షసపదవిన్యాసమున బాడిదకేగి యున్నది. కొంచెము దూరముగఁబోయి యిట శయనించి యరుణోదయమున బయలుదేఱి పోవుదము. రండు.

(అందఱు నిష్క్రమింతురు.)





శ్రీ

కల్యాణరాఘవము.

పంచమాంకము.

ప్రదేశము—మిథిలాపురము.

ప్రవేశము—జనకుఁడు, శతానందుఁడు, విశ్వామిత్రుఁడు

రాముఁడు, లక్ష్మణుఁడు.

విశ్వా—జనకచక్రవర్తీ! ముహూర్తటికి ఇంకేల?

జన—ఒకమాఱుకాదు. రెండుమాఱులుకాదు. మునిచంద్రా! ధన్యుఁడ.

గీ. యతులు రాకచే ధన్యుఁడ; ♦ హితుని సుతులఁ
గనఁగఁ దిరుగ ధన్యుఁడ; మహో ♦ గ్రస్వభావ
తాటకాఘ్నుల కాతిథ్య ♦ ధర్మకలన
జరుపధన్యుఁడ; మూఁడవ ♦ పజినిమజల.

లక్ష్మ—రాజేంద్రా! మీహితుని సుతులము మేమిద్దఱమా ఱుము. తాటకాఘ్నులని మీరు చెప్పుచున్నారు. కాని తాటకాంత

కులము మేమిద్దఱముకాము. అసహాయశూరుఁడయిన మాయన్నగారగు శ్రీరామచంద్రుఁడొక్కఁడే. కాన మీరు కొంచెము సవరించుకొని యనుగ్రహముగ నాకుఁ బంచియిచ్చిన గౌరవమును మాయన్నగారి కొసఁగుఁడు.

రామ — (నవ్వుచు) తమ్ముఁడా! బహువచనప్రయోగ మేల?

జన — వత్సా! రామానుజా! తాటకాఘ్నులని మీయన్నగారిని బహు వచనప్రయోగముచే గౌరవించితినని యనుకొనరాదా?

రామ — రాజేంద్రా! మునిప్రభావమున జరిగిన పనికిఁ నన్నుఁ బెద్ద సేయ నేల?

జన — సెబాస్!

గీ. పండ్లఁబోలు పెను ఫిరంగి ♦ గుండ్లఁబోలు
వజ్రములఁబోలు భవ్య దీ ♦ పములఁబోలు
భువిని స్ఫటిక సాలగ్రామ ♦ ములనుబోలు
సుతులఁగను దశరథు భాగ్య ♦ మతిశయంబు.

విశ్వా — రాజేంద్రా! ఈమాత్రమునకే యొకటి, రెండు, మూఁడు సారులు ధన్యుఁడనయితినని గణించుకొనుచున్నావా! నాలుగవసారి, యైదవసారికూడ ధన్యుఁడవు కాఁదలఁచియున్నావు.

జన — మహానుభావా! అదెట్లు? ముందునాలుగవసారిధన్యతె ట్టిదో సెలవిచ్చెదరా?

రామ — (అపవారించి) గురూత్తమా, సంక్షేపముగఁ జెప్పుము.

విశ్వా — (తలరామునివంక నూఁపి) జనకరాజేంద్రా! మీ పురోహితుఁడగు నీశతానందునకు జరిగిన మహోపకారము మీకుఁ

జరిగినట్లేకదా!

జన—ఇంకను సందేహమా? నాకు జరిగినకంటె నెక్కువ.

శతా—నాకట్టి యుపకారమేమి?

విశ్వా—

సీ. అసువుపోనున్న రోగిని • హస్తశుద్ధి
బ్రిదుకఁ జేయునాతఁడె భిష • వంతుఁడనఁగఁ
జచ్చియుండిన దేహిని • జరణశుద్ధి
బ్రదుకఁ జేసిన యాతఁడే • పాటివాఁడొ!

జన—నాకేమియుఁ దెలియలేదు.

శతా—ఆఁ! ఆఁ! మునిచంద్రమా! నాకు గుండెలు కొట్టు కొనుచున్నవి. మాతల్లిగారే! మాతల్లిగారే!

విశ్వా—

గీ. ఆకురాలున వట్టి మో • డైన తీఁగె
మాఘవునిరాకఁ జిగిరించి • మనెడుకరణి
రమణికోపంబుచే నైన • రాతిబొమ్మ
కుఱ్ఱరాముని దయముద్దు • గుమ్మయయ్యె.

శతా—ఆహా! రామచంద్రా! మాయమ్మగారిని బ్రిదికించితివా? (రామునిఁ గౌఁగలించుకొని) ఎంత మహోపకార మొన ర్చితివి. వయసుచే నీకంటె బెద్దవాఁడనుగావున నమస్కరింపలేదు. క్షమింపుము.

రామ—మహాత్మా! మీరట్లు సెలవీయఁ దగునా? ఇందుకు

నేఁజేసిన మహాపుణ్యమేమున్నది?

జన—ఆఁ! ఆఁ! మాయింటి కతిథియై దయచేసిన యాతఁ డహల్యాశాపవిమోచకుఁడా? ఏమి నాధన్యత!

విశ్వా—నాలుగవసారి ధన్యత యేదో చెప్పితివా?

జన—ఇఁక నైదవసారి దేమో దయచేసి చెప్పెదరా?

విశ్వా—దాని యవసరమునఁ జెప్పెదను.

శతా—రామచంద్రా! ఇందున "నేమి పుణ్యము చేసితి" నని యనుట న్యాయమా!

గీ. కాంతను ద్యజించుకాంతుతోఁ ♦ గాంతఁ జేర్పఁ
గలుగుపుణ్యంబె యింతంత ♦ గాదనంగ;
దల్లి నెడఁ బాయుపుత్త్రుని ♦ దల్లిఁ గూర్చు
పరమపుణ్యంబునకు భూమి ♦ పట్టఁగలదె?
పితదయకుఁ బాత్రపుటంటు ♦ వెలయుఁగొంత;
సుతునిదయకైహికప్రసాక్య ♦ సుంతకలదు;
సతిదయకు మట్టెరంగు కా ♦ నంత యుండుఁ;
దల్లిదయశుద్ధ దివ్యత ♦ త్త్వంబు కండె.

రామ—

కనవుతో నున్నమణియూడ్చి ♦ వినరినై పు
పీఠినున్నాతనికది ల ♦ భింపవచ్చు;
దానిచే వాఁడు భాగ్యంబుఁ ♦ గానవచ్చు
నూడ్చు సేవకు పుణ్యమే ♦ మున్నదిందు?
కలిసిబూడిద నున్నయం ♦ గారకణము

రథ్యలోఁ బాఱనైనఁగఁ • బ్రక్కతాటి
కిమ్మడడికాలి యూఁతంత • గాలవచ్చు
నూడ్చు సేవకు పాపమే • మున్నదిందు?
నిదురఁ దిట్టిన తిట్టులు • నింద్యమగునె?
నిదుర దేవార్చనలు శుభా • స్పదములగునె?
మనసుతో లంకెలేని నా • మాన్యకృతుల
పాపపుణ్యచింతన సేయ • వలనుపడదు.
ఇట్లె నేవచ్చువేళ నా • దృచ్ఛికముగ
నా పదరజంబు ఱాతిని • నాతిఁ జేసె
నేమియు నెఱుంగఁ దెల్లవో • యి నిలఁబడితి
యిట్టిననుఁ బెద్ద సేయుదు • రేల మీరు.

శతా—ఇట్లు వచియించుచున్న నీతో నేనేమనఁగలను?

విశ్వా—(తనలో) స్తుతివాక్యములు వినుటచేఁ గాఁబోలు రాముని మొగ మెఱుపెక్కినది. (ప్రకాశముగ) శ్రీరామపాదము సోఁకిన వెంటనే శాపమును బాయుదువని మీతండ్రిగారు మీతల్లిగారికి గడువుఁ బెట్టిరి. శతానందా! అట్టి రామమూర్తి నిందుకై తెచ్చి నన్ను స్తుతింప మఱచుట న్యాయమా? (నవ్వును)

శతా—మీరు నాకు పితృసములు. మీదయ నెన్నఁడయినను మఱతునా? ఈమహోపకారమునకు మీకేమియ్యఁగలము.

లక్ష్మ—(అపవారించి) అన్నయ్యా! కొంచెము మస్తిమితతగ్గి యున్నట్లున్నారేమి?

రామ—విశేషమేమియు లేదు.

గీ. కత్తి పోటులు తనువును ♦ గాయపఱచుఁ ;
దిట్టుపోటులు జీవంబుఁ ♦ దెగఁగఁ జేయు
స్తుతుల వేల్పులు చిత్తంబు ♦ తుఱుము సేయు
మెత్తనైన పదను నకె ♦ మిగులఁగోఁత.

లక్ష్మ—ఆతనికి జరిగిన మహాపకారము చే నాతఁడు తన కృతజ్ఞతను విశేషముగ వెల్లడించుచున్నాఁడు. మన్నింపఁదగును.

శతా—మాతల్లిగారు మాతండ్రిగారిగారి యాశ్రమమునకుఁ బోయిరా ?

విశ్వా—ఎప్పుడు రామభద్రుఁడు వచ్చునో, యెప్పుడాతని పదరజస్పర్శమున ఱాయి రమణియగునో యని నిరీక్షించుచుఁ దత్స మీపముననే గౌతమర్షి యున్నాఁడు. అహల్య నాతఁడే యాశ్రమము నకుఁ దీసికొనిపోయెను.

శతా—సంతోషము.

జన—శతానందగురువరా ! సాధ్యమయినంతత్వరలో మీరా శ్రమమునకుఁ దయచేసి తల్లిగారిని దర్శించి సేవించి తిరుగ నిటకు దయచేయుదురుగాక !

శతా—అటులే.

జన—గాధినందనా ! అయిదవధన్యత యేదో యస్థావసరమున నానతిచ్చెదమని సెలవిచ్చితిరి. అది సీతాకళ్యాణమును గూర్చినదే యగు నెడల నేనత్యంత ధన్యుఁడనుగదా !

విశ్వా—శివధనుస్సు సజ్యము చేయుట కాని దే సీతకుఁ గల్యాణ మెట్లు ?

జన—అదియే వచ్చిన పెద్దయుపద్రోకము. [illegible]
గకరో యద్దిపణముగాఁ జేసియుంటిని. ఎవ్వఁడు [illegible]
సమీపింపనైన నేరకున్నాఁడు. సీతకుమారుఁడు [illegible]
దోఁచకున్నది.

లక్ష్మ—(తనలో)మాయన్నగారుహర [illegible]
బాగుగనుండును.

జన—

గీ. కన్యకళ్యాణ శుభవయః • [illegible]
వరుఁడె కానంగబడఁడయ్యె; • [illegible]
వంపుమాట యటుంచుఁడు • [illegible]
వంపు, సిగ్గునఁ దలవంపుఁ • [illegible]

విశ్వా—(తనలో) వగఁడుగా [illegible]
చక్షురతీత తేజస్సంపన్నుఁడగు శ్రీరాముఁ [illegible]!

జన—

గీ. పచ్చతోరణమెటుఁ గంటుఁ • [illegible]
పెండ్లియెప్పుడని సామోము • [illegible]
వీరణపుడుబ్బ లెటనైన • [illegible]
దుహిత పెండ్లెప్పుడని గుం [illegible] • [illegible]
బొమ్మలకుఁ బెండ్లిసలిపెన • [illegible]
వేగరమ్మాచు జానకి • [illegible]
నీకుఁ గలిగినయుచితత • [illegible]
దమ్మయనిలోన సిగ్గంది • [illegible]

కొడుకుకంకణము గూర్తురు ♦ కూర్చువస్త్ర
మైన నద్దాని నేకష్ట ♦ మైనఁబడుచుఁ
త్వరఁగ వదలుచుకొనుదాఁక ♦ దండ్రి యోర్వఁ
డకట! యిది యేమిచోద్యమో ♦ యవనిమీఁద.
అమ్మలక్కలంద ♦ ఱంతఃపురినిఁ జేరి
యింక నూరకుంటి ♦ రేల యనుచు
నాదురాణి నడుగ ♦ ఖేదావిలాస్యయై
పులుకుపులుకు నన్ను ♦ నలుకఁజూచు.

సీ. పెద్ద కన్నులవాఁడు ♦ ప్రియదర్శనమువాఁడు
పదునైదు పదునాఱు ♦ వయసువాఁడు
చాపకళాశాలి ♦ శాంతస్వభావుఁడు
వేదవేదాంగ సం ♦ విద్వరుండు
నిశ్చలతేజుఁడు ♦ నిర్మలరూపుఁడు
నిత్యసంస్మిత ముఖ ♦ నీరజుండు
లోకమనోహరుఁ ♦ డేకపత్నీవ్రతుఁ
డతులసత్వాఢ్య బా ♦ హార్గళుండు
నైన రాసుతుఁ గని జాన ♦ కమ్మనీవు
ప్రియుఁగ వరియింపుమనుచుఁ బ్రా ♦ ర్థించుటకును
హరధనుఃకార్య మొక్కటి ♦ యడ్డుదగిలె
నద్దినెఱవేఱు వెఱవేదొ ♦ యకట! యెఱుఁగ.

లక్ష్మణ—(తనలో) ఈరాజు మాయన్నగారినే యభివర్ణించుచున్నట్లున్నది. (ప్రకాశముగ) రామచంద్రా! శివధనుస్సు వంచు శూరుఁడే లేఁడని యీరాజు మిగుల పరితాపపడుచున్నాఁడు. మీరు వంచఁగలరని యీయనతో జెప్పుదుని విశ్వామిత్రుఁడు తాతగారితో

నేను మెల్లఁగఁ జెప్పనా ?

రామ—(అపవారించి) తమ్ముఁడా! నీకెందులకోయి ? ఊర కుండుము.

లక్ష్మ—(తనలో) ఈసమయమునవిశ్వామిత్రుఁడేమియుఁబలుకక యూరకుండెనేమో? అదిగో! ఏమియో చెప్పుటకు గొంతు సవరించుకొనుచున్నాఁడు.

విశ్వా—రాజేంద్రా! ఆఁడుపడుచునుగాంచిన యాతనియొక్కయింతయని చెప్పఁదరముగాదు, కన్యకుఁ బెండ్లియగునంతమాత్రమున నదినరిపోవునది కాదు.

గీ. అత్తప్రీతియో, కోఁతయో ♦ యాఁడుబిడ్డ
బాంమ్మబోధింపొ, సాధింపొ ♦ బోసిమామ
పెట్టొ, తిట్టొ పెద్దములుఁది ♦ వెలఁది నెనరొ,
కనరొ ; తోటికోడండ్రి దో ♦ కట్టొరట్టొ.
అన్ని యిట్లుండ నటుమీఁద ♦ నంతిపురిని
మగనిముద్దొ గుద్దో పడు ♦ కగదిఁగునుకొ
కులట యొడిని గుటకొకూఁతు ♦ కుక్షియెండొ
నిండొ యని కన్నవారొందు ♦ నెగులదెంతొ!

లక్ష్మ—(తనలో) ఓస్! ఈమాట లెవఁడెఱుఁగఁడు? ఇదియా యిప్పుడీతఁడు పలుకవలసినది!

జన—

గీ. ఏకకన్యఁగాంచి ♦ యెనఁగెడువానికే
యిట్టిబాధయనఁగ ♦ నింటనల్వు

రాక్షసబిడ్డలున్న • యాతనిబాధ యిం
కెంతయో యెఱుంగ • నెవనితరము ?

శతా—మింగిలిన మున్నారినిఁగూర్చియు నంతచింత యుండవలసినపనిలేదు. వారిసంగతి లోకముతోఁ పాటిదే యగును. జానకమ్మ సంగతియే లోకాతీతమయినది. అదియైన నీధనుర్వ్యవహారమున నట్లయినది.

జన—మహాత్మా! అందునుగూర్చియే యానందోళన మెక్కువగనున్నది. గాధిపుత్రా! శంకరచాపము సజ్యముచేయు నాతఁడెవఁడు లభింపకుండు నెడల నేమికావలసినది? ఎంతకాల మందులకై నిరీక్షింపవలసినది ?

లక్ష్మ—(తనలో) ఈసారి విశ్వామిత్రుఁడు మాయన్నగారిని గూర్చి చెప్పకుండునెడ నేనే తెగించి చెప్పెదను. ఏమి ? ఇంకను విశ్వామిత్రుఁడు మాటలాడఁడేమి ? (లక్ష్మణుఁడు లేచును.)

రామ—(అతనిఁ గూర్చుండఁబెట్టి యూరకుండుమని సంజ్ఞ సేయును.)

లక్ష్మ—(అపవారించి రామునితో) ఈరాజేంద్రునిమాటలు నేను సహింపఁజాలను. ధనుస్సు వంచునాతఁడు లభియింపఁడనుచున్నాఁడు. జగతి నిర్వీర్యమైపోయెననుకొనినాఁడా ? మహావీరులగు మీయెదుట నీమాటలువిని నేనూరకుండఁగలనా ?

రామ—(అపవారించి)తమ్ముఁడా ! ఇదికోపమునకదనుకాదు, మనగురువుగారే యుచితరీతిని జెప్పెదరు.

లక్ష్మ—(తనలో) నీళ్ళు నములుచున్నట్లు మునిమాటలాడునుగాని విడఁగొట్టి తెగవేసి రెండు తునకలగునట్లు మాటలాడఁడు.

కట్టి చెప్పుచున్నాను. కావున రామభద్రుఁడు విల్లువంపబూనుట నా కిష్టము లేదు.

విశ్వా—(అపవారించి) పణమును బెట్టుటవఱకే నీయిష్టము గాని యటుపైన నీయిష్టమేమున్నది ?

జన—(అపవారించి) అది నిజమేకాని యీధనుస్సు ప్రభావము శ్రీరామచంద్రునితో మీరిదివఱకు సెలవిచ్చితిరా ?

విశ్వా—చెప్పినయట్టులే చెప్పినాను. దాని నీవు వంపవలసి యుండునని నేను చెప్పలేదు.

జన—నేనిప్పుడు చెప్పనా ? మీరు చెప్పెదరా ?

విశ్వా—నీవు చెప్పకుండునెడల నాతఁడు వూనుకొనునా ? పిమ్మట నేను చెప్పెదను.

జన—శ్రీరామచంద్రా ! గాధేయసవన సంరక్షకై యీదేశ ప్రాంతములకు వచ్చి పూర్వపుణ్యవశమున నాకు దర్శనమిచ్చితివి. మహానందభరితుఁడనైతిని. శివచాపము నెక్కువెట్టినవానికి నాకూఁతు నిచ్చెదనని దీక్షవొనర్చితినని యిదివఱకు జరిగియున్న మాటలవలన వినియుందువు. విల్లు వంచుటకుఁ గార్తవీర్యార్జునాది వీరులువచ్చి విముఖులై పోయిరి. ఆవిల్లువంచఁగల మహాపురుషుఁడెవ్వఁడును గానఁబడలేదు. రాక్షసక్షోదనదక్షాక్షీణభుజాబల విశేషుఁడవగు నీవిందులకు సమర్థుఁడవయి యుందువు కావున—

విశ్వా—రామభద్రా ! అవశ్యము హరచాపమును సజ్యము చేయుము.

రామ—రాజేంద్రా ! అనేకాస్త్రములొసఁగి యనేకశక్తులఁ గటాక్షించి, యాసురబలరహస్యములెన్నియో వెల్లడించి, తాను

నాకు సమీపమున గూర్చుండి, చంపవలసిన నిముసమునుగూడ నిర్దేశించి, మాగురుఁడగు నీమహర్షి శిఖామణి రాక్షసుల నాచేఁజంపించినాఁడు. యథార్థముగ నాతనికి నాపైనున్న కటాక్షమే యసుర హనన కారణము కాని నాబాహువులలోనున్న సత్వముకాదు. ఇప్పుడుకూడ నామహానుభావుని కటాక్షమే కాలకంఠధనువును వంపఁగలదు.

జన—(తనలో) ఆహాహా! ఏమిసౌజన్యము!

లక్ష్మ—(తనలో) ప్రాణమైన వదలుకొనవచ్చునుగాని చేసిన గొప్పపని మునిమెప్పును వదలుకొనుట యీతనికిఁదక్క మఱెవ్వరికి సాధ్యము.

శతా—ఆహా! శ్రీరామమూర్తి వంటినిరహంభావస్వభావునెచ్చటను గనివినియుండలేదు.

గీ. చేయకుండఁ జేసితినని ♦ చెప్పునాతఁ
డధముఁడు, రవంత చేసి కొం ♦ డంత చేసి
నాఁడననువాఁడు గర్వి; యెం ♦ తయొ యొనర్చి
సుంతఁ జేసితిననువాఁడు ♦ సుజనుఁడిలను.
సర్వలోకోపకార వి ♦ స్తారకార్య
వారమొనరించి భగవంతు ♦ వైభవంబొ
శిష్టకరుణయొదానిని ♦ జేసెననుచు
తన్నుమఱచెడువాఁడెపో ♦ దైవమిలను.

జన—గురూత్తమా! బాగుగ సెలవిచ్చితిరి. అట్టిమహానుభావుఁడు హరధనువువంచి, నాకన్యనువరించి, నాచిత్తభేదమునువారిం

చినస్నేహ కృతార్థుని జేయఁగలఁడని తోఁచుచున్నది.

విశ్వా—ఊహములతోఁడ నింకఁగాలక్షేపమేల? ఆధనువుపెట్టెను దెప్పింపుము.

జన—ఇప్పుడే యీకార్యము జరిగింపుమని సెలవా?

విశ్వా—శుభము సంకల్పించిన వెంటనే జరుపవలసినది కాదా?

జన—చిత్తము. ధనువీవెనుకనేయున్నది, సేవకా! ఈద్వారమును దెఱువుము.

(తెరయెత్తఁగ పుష్పమాలాద్యలంకృతంబగు నొక్కగర్భగృహమున ధనువు గానఁబడును.)

అందఱు—(లేచినమస్కరించి) ఓం! హరహర! మహాదేవ శంభూ!

లక్ష్మ—(తనలో) ఓస్! ఈమాత్రపుధనువునే యెవరువంచ లేకపోయిరా?

జన—(రామచంద్రునిఁ గాఁగలించుకొని) నాయనా! రామచంద్రా! ఇటువచ్చి దానిని సజ్యముచేసెదవా?

విశ్వా—రాజేంద్రా! ఉండుము. రామచంద్రా! తొందరలేదు. జనకచక్రవర్తీ! జానకినిటకుఁ బిలిపింపుము.

రామ—(తనలో) ఆహా! నామనసులోని యూహ మేనినోట నుండి వెడలినదికదా! మహాత్మా!

జన—గాధినందనా! రాణివాసముననున్న జానకియిటకేల?

విశ్వా—తండ్రియొద్ద రాణివాసమేల? ఈమునలిమునిముఖ్యుల యొద్ద రాణివాసమేల? భర్తయొద్ద రాణివాసమేల? పుత్త్రికైన

సౌమిత్రియొద్ద రాణివాసమేల?

లక్ష్మ—సెబాస్ ! గురూత్తమా! బాగుగఁబలికితివి.

రామ—(తనలో)ఆహా ! మునీశ్వరా! నీవాక్యము మోఘము కదా !

జన—

సీ॥ భగ్నచాపమింక ♦ బల్లెపైనుండఁగ
భర్తయనుచు రాము ♦ భద్రిసంటి
భవనమాన తేజ! ♦ భవదీయవాక్యంబు
బహుళభవ్యభార ♦ భరితమయ్యె.

సేవకా! జానకి నిటకుఁ బంపుమని రాణిగారితోఁ జెప్పుము.

రామ—(తనలో) హృదయమా!

గీ. భైరవాకార రాక్షస ♦ వీరదర్ప
నమున నిసుమంతయుంగుకు జెం ♦ దకయయుండి
మృదులమృదులాంగి సీత నీ ♦ క్షింపఁదలఁచి
త్రొడికెదేల యిప్పుడె మెత్త ♦ బడెద వేల ?
ఇలను సుఖదుఃఖ భాగార్థ ♦ ములకు శాశ్వ
తముగ సీతోడ నూర్పు కోఁ ♦ దలఁచినట్టి
సుదతివచ్చు దశఁబడకె ♦ చూడుమయ్యె
వృథమదర్శనమతి కృతా ♦ ర్థంబుగాదె?

[జానకియు మృగలయుఁ బ్రవేశింతురు.]

జాన— ఎవ్వరిది కొత్తవారున్నట్లున్నారు (పోఁబోవును.)

రాము——ఆహాహా !

జన——(ముందునకుఁబోయి జానకిని బట్టుకొని) అమ్మా! పోనక్కఱలేదు, ఈతాతల నెఱుఁగనే యెఱుఁగుదువుకదా! ఆ రాజకుమారులలో

గీ. పోకమ్రాకుఁబోలెఁ ◆ బొడుగైనవానిని
పచ్చనైన పట్టు ◆ బట్టవాని

తల్లీ! తలవంచుకొనెద వేల? (గడ్డముపట్టుకొని) ఇదిగో! చూడుము.

మొయిలు హొరాయలు మేని ◆ మురిపముగ్గులవాని
పరమతేజమైన ◆ వానిఁగనుము!

జాన——(తనలో) కన్నులు మూసికొనినను నా మనోహరుని దివ్యతేజము ఱెప్పలఁగుండ కన్నులలోఁ బ్రవేశించి యెల్లెడలంతఁ బ్రకాశింపఁజేయుచున్నదే! ఇచ్చట సాక్షాత్కరించినది నా తపఃఫలమైన దైవమైయుండునా?

రాము——(తనలో)

గీ. మేఘమిచటనుండ ◆ మెఱుపెచ్చటను నేల
ఈ విచిత్రచాప ◆ మేల నడుమ!
భవునిధనువు వేగ ◆ వంచిరో త్రెంచిరో
నిన్ను నన్ను నన్ను ◆ నిన్నెనర్తు.

జన——అమ్మా! నేజెప్పినకాంతిని జూచితివా? మాటలాడ వేమిజానకీ?

జాన——అబ్బా! ఏదులకు?

జనక——అదేమి? కన్నులట్లు మూసికొందు వేల?

జాన —(తనలో) లోనంబ్రవేశించిన యామహనీయతేజోరాశి తిరుగంబైకిబోవునేమోయనివెఱ్ఱిపడికన్నులుమూసికొంటినిగాని ఱెప్పలుదూరి లోంజొరంబారినకాంతి ఱెప్పలు తెఱచిననైనం బోవునా? (కన్నులు తెఱచును.)

జన—అమ్మా! కన్నులు తెఱువుము సిగ్గుపడక చూడుము.- ఇతండె దాశరథిరామచంద్రుండు (నవ్వుచు) ఆతండు నిన్నుం బెండ్లిచేసికొనునంట. ఏమందువు?

జాన—(నిమ్మళముగ) హరధనువుమాట?

లక్ష్మ—(తనలో) సెబాస్! మీంకన్యకా! మారామచంద్రునకు నీవేతగుదువు.

రామ—(తనలో) హరధనువు వంచిన తరువాతనే

జాన—తండ్రీ! నన్ను వదలుము. (జానకిమృదులను జేరును.)

మృదుల—(అప)సీతమ్మా! ఎంతయదృష్టవంతురాలవమ్మా!

జాన—(అప) చూడుము. చూడుము. మాచెల్లెలూర్మిళకుసౌమిత్రి మిక్కిలితగియున్నాండుసుమా!

మృదుల—అమ్మా! నీపెండ్లికాకుండనే నీచెల్లెలికిం బెండ్లి జేరపుమాటలా!

రామ—రాజేంద్రా! గురూత్తమా! ఇంక ధనువు నొద్దకు వెడలవచ్చునా?

విశ్వా—అభ్యంతరమేమి?

రామ—తమ్ముండా! ఈవిల్లు నీయొద్దనుంచెదవా?

(ఇచ్చి ధనుస్సునొద్దకు నిమ్మళముగంబోవును.)

జన—(తనలో)అన్నియుననుకూలముగనున్నవి. ఈధనుస్సేని చేయునో?

గీ. హర ! శశాంక రేఖాధర ! ♦ యాత్రి తాక్ష
హర ! యెపుడు నైహికపు దేవు ♦ లాట నదుగ
నెదియు నొకటికోరెద క్షమి ♦ యింపు మిపుడు
సీత రామున కిల్లాలిఁ ♦ జేయుమయ్య.

రాము—(గద్దెనుఁజేరి ప్రదక్షిణమునుఁ జేయుచు.)
హర ! త్రిపురహర ! గజదైత్య ♦ హర ! పదాబ్జ
భక్తకృతపాపచయ హర ! ♦ ప్రసవబాణ
విపులమద హర ! భూమీశ ♦ తపవనహర !
ఏను నీవిల్లువంతు క్ష ♦ మింపుమయ్య.

శాన—(తనలో) రామప్రభూ ! మీరిరువురు సీతారాముల సఫలమనోరథులఁ జేయుదురుగాక !

రాము—(తనలో) విల్లెత్తు వంచెదనో యని జానకి నన్నే క్రీగంటఁజూచుచున్నది. ఆహా! కృతార్థుఁడనుగదా! (ప్రకాశముగా) విల్లందుకొనుటకనుజ్ఞయేకదా ?

విశ్వా—హరప్రసాదోస్తు.

రాము—ఇదుగో. (పూలమాలికను జేతితో నిచ్చును.)

(లక్ష్మణుఁడుతక్క- నందఱు నవ్వుదురు.)

లక్ష్మ—ఆహా ! ప్రమాదము. రామునకు సీతాకుసుమ కోమలవిన్యస్తహృదయమ్మునఁ జైపుష్పమాలిక నెత్తినుకొంటఁబోలు. (కోప ముతో) ఆయనయభిప్రాయము నెఱుఁగకుండ నట్టసనవ్వులన్యాయముగా? రాజేంద్రా ! నీవామాలికఁ దీసికొని శ్రీసీతాదేవికిమ్ము దాని నేమి చేయవలయునో ఆమెయే యెఱుఁగును.

జన—(తీసికొని) అమ్మా! ఇది తీసికొనుము.